
గురువులు
వివేకానంద
చికాగో నగరోపన్యాసములు



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014



స్వామి వివేకానందు.

స్వామి వివేకానందుని

Swami Vivekanandani

'చికాగో' నగరోపన్యాసములు

Chicago Nagaropanyasamulu

శ్రీ ధర్మకర్త, అమండి వ్యాసమూర్తి సిద్ధాన్తిగారి కుమారులు

పరబ్రహ్మశాస్త్రి వ్యాసనిర్మలచే

తెనుఁగున వ్రాయఁబడి

శ్రీరామకృష్ణమఠమునకు ధర్మకార్యముగ సమర్పింపఁబడెను.

కాకరపల్లు, కృష్ణాజిల్లా.

1920.

వెల 6 అణాలు

విషయసూచిక.

యామోదమును దెలుప లేచి 'అమెరికాసోదరీసోదరులారా' యని కంఠమెత్తి వచింపఁగానే యానిండుసభయంతయుఁ దహాతహఁ గలకలారావముగలదై, తూర్పునుండివచ్చిన యొకసన్యాసి, స్త్రీలనుముందుగను బురుషులనుబిదపను జేర్చి సభ్యులను రమ్యముగ నాహ్వానముసేసి, లోకమునెల్లను దనకుటుంబముగ నెంచుకొనునంతటి సమత్వముగలవాఁడని యాశ్చర్యపడెను. అచ్చటి జనులందఱు 'మనలో నొకండైనను నిట్లు దలపోయఁడుగదా' యని యొండొరులనుకొనిరి. ఆక్షణమునుండియు స్వామియందందఱికిని భక్తివిశ్వాసము లతిశయించెను. తరువాత, సభావిషయమున శ్రమంపడుచున్నవారలు సభకువచ్చియున్న జనులరొదను మాఱువిధమున నణంపఁజాలక, "వివేకానందస్వామి యుపన్యాసమునో, కథనో, చివరమీకుఁజెప్పనై యున్నాఁడ" ని ప్రలోభపెట్టి, బాధకరముగనున్న సభాజనమును శాంతిపఱుచుచుండుట సామాన్యమయ్యెను. ఈకథలు కొన్ని యీచిన్నిపొత్తము నందుఁ బొందుపఱిచితిని.

ఈమహామతసభ హిందుమతచరిత్రమున నొకక్రొత్త శకము నారంభించెనని చెప్పవచ్చును; హిందుమతప్రాముఖ్యము క్రమక్రమముగ నందఱకును జక్కఁగఁ బోధపడఁగలదు. ఈమతసభ మొదటినుండి సమాప్తివఱకును గనులమిఱుమిట్లుగొలుపు నలంకారప్రభలతోడను, బరదేశప్రతినిధుల ప్రతిభలతోడను, దేవేంద్రసభను మించియుండెను. కోట్లకొలఁదిజనుల నానావిధమతాభిప్రాయములును నీసభావేదికపై నివేదింపఁబడి యామోదింపఁబడెను. ఈసభను

శ్రీయుత "ఝూన్ హెన్రి బారోస్" దొరగారిటుల వర్ణించిరి.

"నిర్ణీతకాలమునకు ముందుగనే సభామందిరము ప్రతినిధులతోడను జూపఱితోడను గ్రిక్కిఱిసియుండెను. దేశము నలువైపులనుండియు, నితరదేశములనుండియు నాల్గువేల సభ్యులు కుతూహాలులై వచ్చి కొలంబియాసభ నలంకరించిరి. ఉదయముపదిగంటలకుఁ బెక్కులు పలుజాతీయపతాకములు పైని నల్లారుముద్దుగ నల్లలాడుచుండ, వేలకువేలు సభ్యులుల్లాసంబున దరహాసితవదనారవిందులై కొలువుదీర్చి కూర్చుండఁ, బ్రపంచప్రతినిధులు పలువురు చేయిచేయియుఁ బట్టుకొని మందిరాంతరమునకు విచ్చేసిరి. నట్టనడుమను సంయుక్తరాష్ట్రములలోని ప్రధానమతగురువై, సభాధ్యక్షతాదక్షుండై, సింహాసనాసీనుండునై ఈశ్వరధ్యానంబుతో సభాకార్యముల నారభించెను.

"ఆయన కిరుప్రక్కలను బ్రాగ్దిశాప్రతినిధులు బ్రాహ్మబౌద్ధ మహమ్మదీయమతస్థులు దివ్యాంబరధరులై సమాసీనులయిరి. అందగ్రగణ్యుఁడు వివేకానందస్వామి. ఈయన కాషాయవస్త్రములనుధరించి యెల్లని తనముఖంబుపై శిరంబునఁ బచ్చనితలపాఁగఁజుట్టి సభ్యులనాకర్షించుచుండెను. వానిప్రక్కనే బ్రహ్మసామాజికుఁడు నాగర్కారుమహాశయుఁడును దరువాత సింహళద్వీపమునుండి ప్రతినిధిగవచ్చిన బౌద్ధపండితుఁడు ధర్మపాలుండును గూరుచుండిరి. మహమ్మదీయ, పారసీక. జైన, మతగురువులును, 'చీనా' 'జపాను' దేశమహాశీయులును, మఱియు ననేకబుద్ధిమంతులు తను

మతమును బోధింపఁ బ్రాతినిధ్యముఁ బూని యేతెంచి యుచితాసనంబుల నలరించిరి.”

వివేకానందస్వామి తనయుపన్యాసాంతమున నిటుఁ జూచుచున్న ప్రపంచమహాసభను బహురమణీయముగ నశోకచక్రవర్తికాలపుకూటముతోడను, నక్బరుచక్రవర్తి మతసభలతోడను బోల్చి, వానియైతిహాసికోన్నతివిషయమై స్వాభిప్రాయమును నిపుణముగ వ్యక్తీకరించెను. దానిసారమును జదువరులు గ్రహింతురుగావుత.

మిత్రులారా, నాప్రార్థన యొకటిమాత్రముగలదు. ఇందు మతము విషయమగుటచే భాషాంతరీకరణమందు, నాకుసాధ్యమైనంతవఱకు, మాతృకనే యనుసరించినాఁడను. మహాపురుషునియుపన్యాసము, గంభీరమైనవిషయము, నిరుపమానమగు విమర్శనము గావున వీని నాలోచించి గుణగ్రాహకులరగు మీరు నాభాషాలోపములను గరుణింపుఁడు. బాలురకు సయితము తేలికఁగా దెలియునని లఘుటీకను జేర్చి, స్వామి యుదహరించిన గీతోపనిషదాదివిషయములకు మూలములను దాత్పర్యసహితముగ వ్రాసినాఁడను.

వివేకానందస్వామి జీవితసంగ్రహము

వివేకానందస్వామి 1863 వ, సంవత్సరమున జన్మించెను. వారు వంగదేశ పుకాయస్థులు. వీరు సన్యసింపక పూర్వము నరేంద్రనాథదత్తుఁడని పిలువఁబడుచుండిరి. వీరి వంశమున నందఱును న్యాయవాదులు. కొంతకాలము వీరి తండ్రి మధ్యపరగణాలలో గొప్పన్యాయవాదియై తనరెను. తరువాతఁ గాలీఘట్టము (అనఁగా కలకత్తా) నగరమున 'హైకోర్టు'లో 'లాయరు' గనుండెను. మనస్వామికిని వంశానుగతమగు న్యాయవాదిపదమునందే దృష్టిపాఱెను; అంత 1884 వ, సంవత్సరమున బి. ఏ. పరీక్షయందాయన యుత్తీర్ణులయిరి.

స్వామి బాల్యము సజ్జనసాంగత్యమందును, సత్ప్రవర్తనమునందును, దైవధ్యానమందును రామాయణపారాయణమునందును నత్యంతాసక్తిని వెల్లడించెను. అన్నిపరీక్షలలోను నుత్తమముగఁ గృతార్థుఁడగుచుఁ దోడిచదువరులకును గురువులకును గౌరవాస్పదుఁడై పొగడొందెను. శాలురుచేయుప్రశ్నములకు 'బైబులు' (క్రైస్తవమతగ్రంథము) పాఠముచెప్పునుపాధ్యాయుఁడు సమాధానముచెప్పలేక పరిహాసపాత్రుఁడై యుండ గురువులగౌరవమును గాపాడి తానే

లేచి సరియైన ప్రత్యుత్తరములనిచ్చి సంతుష్టిపఱచుచుండె నని విందుము. నరేంద్రునకు (పూర్వాశ్రమవ్యవహారనామము) సంగీతము, సాహిత్యము, చిత్రలేఖనము, నర్తనము మొదలగు విద్యలందుఁ బాండిత్యముగలదు. ఇంతియకాక ముఖమునందు జీవకళ, దృష్టియందుగంభీరత, విశాలఫాల ప్రదేశము లోనగుసహజలక్షణములుగలిగి జనులనెల్లర నతఁడాకర్షించి తనభావిమహిమను సూచింపఁగలిగెను.

పిదప, మున్ముందుగ 'వకీలు' పనినారంభించినను నందు గడితేఱఁడు. కాని నరేంద్రుఁడు మతవిషయమునఁ బట్టుదలవహించి స్వమతపరమతములందుఁగల మహాతత్త్వముల నెఱింగి యీశ్వరభక్తుఁడై కాలముగడుపఁదొడఁగెను. దురాచారపిశాచముల మిగులనెగటొంది, యీఁడప్పుడు మెప్పు వడయుచున్న బ్రాహ్మమతమునఁజేరి దైవకీర్తనములందును ధ్యానములందునుఁ దన్మయుఁడై కీర్తించుచుండెను. దేవుని జూడవలయునని యాయనమనను మిగుల బాధించెడిది; దేవునిజూచితిరా? నాకుఁజూపఁగలరా? యని గురువులను బలువురనడిగి తృప్తిగనక తొట్రుపడుచుండ, వీరిమనోరథము నీడేర్చి పరమవేదాంతోపదేశముల సంతృప్తిపఱచిన మహామహుఁడు జగద్గురువు శ్రీరామకృష్ణపరమహంస. ఈమహానీయుఁడు కాళీనగరమున వెలయు కాళికాలయమున నర్చకుండై శిష్యుల ననేకుల నాజేర్చి మహాయోగియై వఱలెను. వీరిమతోపదేశములనిగ్గు "స్వమతవిసర్జనమును

బరమతదూషణమును గూడనివి" యని మనము తెలియు దుము. 'మీరలు నేచెప్పినమహాతత్త్వములను బరుల కంద ఱకు నుపదేశింపుఁడు' అని తమశిష్యుల కానతిచ్చి 1886వ, సంవత్సరమునఁ దమసొత్తగు పరమపదవి నలరించిరి.

అప్పటినుండియు ఛాత్రవరులు కొందఱు సన్యసించి నానాదిక్కులఁ నుపన్యాసములనిచ్చుచువచ్చిరి. వివేకానంద స్వామి పరమగురునిజీవితకాలమందే యత్యాశ్రమమును స్వీకరించెను. ఇంతదనుక గురుపాదములసేవించి, పిమ్మట హిమవత్ప్రదేశములందుఁ జిరకాలమునంచరించి మహాజ్ఞా నియై వచ్చి కాశీనగరమున నొకమఠమును స్థాపించి సహా ధ్యాయులకుఁ దానుబెద్దయై లోకోపకారమునకు గడంగెను.

1892 వ, సంవత్సరమున స్వామి చెన్నపురికేతెంచెను. వీరి యద్వితీయపాండిత్యనిజూపుమహోపన్యాసముల కచ్చెరు వొంది పౌరులనేకులు శిష్యులై మూఢత్వమునువీడి నిజమత మున గౌరవముగలవారైరి. ఈసమయమునందే 'యమెరికా' ఖండమున 'చికాగో' నగరమందు సర్వమతమహాసభ, కానై యుండుటదెలిసి మనహిందుమతము నుపదేశింప వీరేసమర్థు లనియెంచి రాజాధిరాజులు ధనసాహాయ్యమొనరించిస్వామిని మనకుఁ బ్రతినిధిగ నచ్చటకుఁబంపిరి. ఈసభయందిదివఱలో క్రైస్తవమతమునే యుత్కృష్టమతముగఁ దీర్పుచుండిరి.

మనలో సముద్రయానమునకుఁ జెలరేఁగినవారు స్వామియేయనవచ్చును. అందుఁ దమకుతూహలమును బ్రక

టించి మనకొకపెద్దపత్రమును వ్రాసిపంపిరి. ప్రకృతోపన్యాసము 1893 వ, సంవత్సరము 'సెప్టెంబరు' 17 వ, తేదిని 'చికాగో' సర్వమతసభయం దీయఁబడెను. దీనిసారస్యము చదువరులు గ్రహింతురుగాత.

ఇట్లు దినమునకు రెండుపన్యాసములచొప్పున నమెరికాలోని నానాప్రదేశములందు జ్ఞాన,కర్మ,భక్తి,రాజయోగములనెల్లను విప్పిచెప్పి యచటిమనుజులమనసులఁదార్మాలు చేసి యందందుసమాజములు,పాఠశాలలు, మఠములు,పత్రికలు మున్నగునవేర్పాటుచేసి యసంఖ్యాకులయిన తనశిష్యుల దేశీయులలోఁబ్రధానులనియోగించి, మతప్రచారమున కానతిచ్చి స్వామి 1895 వ, సంవత్సరమున నింగ్లాండునకేగెను.

అచ్చటఁ గొన్నిమాసము లుపన్యసించి, యటనుండి 'స్విట్జర్లండు' 'జర్మనీ' మున్నగు దేశములందునయితము తమ వేదాన్తజ్ఞానసూర్యుని బ్రకాశింపఁజేసి తుదకు జన్మస్థానమునకు 1897వ, సంవత్సరమున వచ్చెను. అంత భారతవర్షమునందంతటను దృష్టిదీర నుపన్యాసవర్షములనుగురిపించి సోదరుల సత్క్రియాకాండములను స్వీకరించి మఠములను వేదాంతసభలను, సేవాశ్రమములను, ననాథశరణాలయములను, బత్రికాకేసరులను, బాఠశాలలను, సమాజమందిరములను, గోష్ఠీమంటపములను, ధర్మసత్రములను, నిరుపేదల కన్నవదుపాయములను లెక్కలేని మహాజనోపయోగములను సమకూర్చి దేశోద్ధారకుండై పఱఁగెను.

స్వామి, రెండవతడవ, మనదేశమునుండి లండను, "అమెరికా" "ఫ్రాన్సు" మున్నగుచోట్లకు జని యనేక ప్రసంగములను జేసి వేదాన్తసంఘములనన్నింటను సంఘటింపఁ జేసి తిరిగి తిర్గి 1900 వ, సంవత్సరము మాతృభూమిని జూచిరి. ఇచ్చటి మహాక్షేత్రములను దర్శించి వేదాన్తోపదేశబీజములను దిక్కుదిక్కున విచ్చలవిడిగ వెదఁజల్లి 1902 వ, సంవత్సరమున 'బేలూరు' ప్రధానమఠమున బ్రహ్మసాయుజ్యమునొందిరి. ఇప్పటికి వారివయస్సు 39 సంవత్సరములుమాత్రమే. తమపూనినకార్యమునెఱవేర్చి దిగన్తవిశ్రాన్తకీర్తిమంతుఁడై తననిజతత్వమెఱింగి స్వామి పార్థివదేహమునుజాలించెను.

శ్రీరామకృష్ణపరమహంస, నరేంద్రునెఱింగి, యితఁడు కర్మయోగియనియు, నలుబదవ సంవత్సరమును జూడఁడనియుఁ, దన్ను దా నెఱింగినవెంటనే దేహమునుజాలించుననియుఁ దన యితరశిష్యులకెఱిగించి, తనకార్యము నిర్వహించువఱకు సిద్ధతత్వము నెఱుంగకుండఁ జేయుము తల్లీ యని తనకాళిని ప్రార్థించెననియును దెలిసి యానందింతుము.

మఱియు నాయానందమినుమడించుచున్నది, ఏలయనఁగా:—ఇచ్చట మామద్రనగరమఠమున జ్ఞానకర్మయోగులగు శ్రీరామకృష్ణవివేకానందుల యంశములో యవతారములోయన నందియముంబోవరించు శర్వానంద రామస్వాములయ్యంగార్లు నాకుఁ బరమపూజ్యులు.

'ఒంటిస్సల్.'

'చికాగో' నగరోపన్యాసములు.

---

[1]హిందుమతము.

వేదమత ప్రాశస్త్యము.

చరిత్రకారులెఱుంగని పూర్వకాలమునుండియు మన కనుగతములయివచ్చుచు, నిపుడు మూఁడుమతములుమాత్రము ప్రపంచమున వెలయుచున్నవి. అయ్యవి హిందుమతము, [2]జొరాస్ట్రియను మతము, యూదులమతము. వానికన్నింటికిని మహావిఘాతములు సంభవించినను నశింపక యవి నిలఁబడి తమయంతశ్శక్తిని వెలిఁబుచ్చినవి. అందు, యూథమతము క్రైస్తవమతమును లోఁబఱుపఁగొనఁజాలక, సర్వజయశాలినియగుతనకూఁతుచే జన్మస్థానమునుండి తఱుమఁగొట్టఁబడెను. తమమహామతమును విశదీకరింపవలయునన్న నిపుడు పారసీకులందఱును గలసి మిగులనల్పసంఖ్యాకులు మాత్రమే మిగిలియున్నారు. ఇట్లుండ, హిందుదేశమున వేదమతమును నడుగంటఁ ద్రొక్కి యణఁపంజూచి యవాం

లఘుటీక.

1 సింధునదీవాస్తవ్యుల మతము; 'హిందు' అని మార్పు.

2 జరదష్టమహర్షి యొక్క మతమని కొందఱు చెప్పుదురు. ఈయన కొన్ని యుపనిషత్తులందుఁ బేర్కొనఁబడెను; ఈమతమే యిప్పటి పారసీక మతమని తెలియుచున్నది.

తరమతములు పెక్కులుద్భవిల్లెను ; గాని యుద్ధురభూకంపమున సముద్రతీరనీరములవలె, నియ్యది క్షణము వెనుకకు మఱలినను, దిరిగి వేయిమడుంగు లధికవేగమున సర్వమును మ్రింగఁజాలు మహాప్రవాహముతో సముద్రజలము ముందునకుఁ జనుదెంచునట్లు, జాతిమతకల్లోలము కొంత విరమింపఁగానే, యీతెగలనన్నింటిని గుటకరించి, నైక్యపఱచి, [1]తానుమాతృమతమేగావున వీనినెల్లను దనమహాశరీరమున దిట్టముగ సంఘటించుకొనెను.

హిందుమతమున సమస్తము నిమిడియున్నది; [2]విజ్ఞానశాస్త్రప్రకారము నవీనకాలమునఁ గనిపెట్టఁబడినవిషయములెల్ల, యేశాస్త్రముయొక్క ప్రతిధ్వనులనఁ దోఁచెడినో, యట్టి వేదాన్తశాస్త్రమునందలి [3]యాధ్యాత్మికోన్నత ప్లావములనుండి, [4]బహుభంగులఁ బౌరాణికైతిహాసికగాథలతో నిండి యుప్పిరిగొనియున్న విగ్రహారాధనమునకుఁ జెందు నథమాభిప్రాయములవఱకును నుపపాదింపఁబడు [5]నానావిధమేధావిషయములును, బౌద్ధుల [6]యజ్ఞేయవాదములును, జైనుల [7]నాస్తికసిద్ధాంతములును, సర్వమును, హిందుమతమునందవకాశమునొంది, దృఢముగఁ గూర్పఁబడియున్నవి.

---

1 వేదమతము, లేక హిందుమతము. 2 ఆంగ్లేయమున 'సైన్సు' అని వచింతురు. 3 పరమార్థవిషయమై ప్రతిపాదింపఁబడిన మహాతత్త్వములు. 4 పలువిధముల. 5 అన్నితరగతుల ఆలోచనాభాగములు. 6 దేవుఁడున్నాఁడో లేఁడో యని సందేహింపఁజేయువాదములు. 7 దేవుఁడు లేఁడని స్పష్టముగ నిరాకరించుమతము.

అట్లయిన, నింతింతదూరసంబంధములుగల యీ [1]చక్రారములన్నియు నేమధ్యప్రదేశమునఁగలియును? పయికి బొత్తుగ విరుద్ధములుగ నగపడుచున్న యీ వేర్వేఱుమతములకన్నిటికిని సామాన్యమైయున్న యాధార మెయ్యది? ఈప్రశ్నమునకే నేనిపుడు సమాధానమును జెప్పఁ బ్రయత్నించెదను.

హిందువులు తమమతమును వేదములమూలమున గ్రహించిరి; అవియే, వారికాధారములు. వేదములాద్యంత రహితములని వారునమ్ముదురు. మొదలును జివరయులేకుండ గ్రంథముండునా యని యీసభ్యులకందఱకును బరిహాసపాత్రము కావచ్చును; కాని వేదములనఁగా నే పుస్తకములని యభిప్రాయముకాదు. వేర్వేఱుకాలములయందు వేఱువేఱు పురుషులు గ్రహించి వెల్లడించిన పరమాత్మవిషయకములగు ధర్మములరాశియని వానియభిప్రాయము. ఆకర్షణస్వభావముగల యొకగొప్పశక్తి ప్రకృతియందుఁగలదు; ఈశక్తి మనుజులకుఁ దెలియకపూర్వముకూడ నాశక్తి యేలాగునఁ బ్రకృతియందు వెలసియుండెనో, మనుజులందఱును నట్టిశక్తి యున్నదని మఱచినప్పటికిని నయ్యది యథాపూర్వముగ నేలాగున బనిచేయుచుండునో, యావిధముననే యాధ్యాత్మికప్రపంచము నేలునట్టి సర్వనియమములును [2]సర్వదా

వేదములు నిత్యములు.

1 చక్రమునొక్క యాకులు. 2 ఎల్లప్పుడును.

వెలయుచునేయున్నవి. ప్రతిజీవాత్మకును బరస్పరముగల నైతిక, ధార్మికాధ్యాత్మికసంబంధములును, బ్రత్యేకజీవాత్మకును [1]దజ్జనకమైనపరమాత్మకును గలనైతికధార్మికాధ్యాత్మికసంబంధములును, మనకుఁ దెలియనియపుడును గలవు; తెలిసి యొకవేళ మనము వానిని [2]నేమఱుటతటస్థించినను, నవిమాత్ర మెల్లపుడును నట్లె వెలయుచుండును.

ఈనియమములను మొట్టమొదటఁ దెలిసికొనినవారు ఋషులని వ్యవహరింపఁబడుచున్నారు. వారలను మేము సంపూర్ణజ్ఞానులనుగ గౌరవింతుము. ఈఋషి[3]పుంగవులలోఁ గొందఱు సతీమణులును గలరని యీసభవారల కెఱుక పఱుప నాకానందముగలుగుచున్నది.

మఱియు నీనియమములు [4]నియమములులాగున నశింపక శాశ్వతముగ నుండవచ్చునుగాక; కాని వాని కాది యుండితీరవలయుఁగదా యని యిచ్చట శంకింపవచ్చును; సరియే; వేదములు, 'సృష్టి యాద్యంతరహితమ'ని మాకు బోధించును. మాయాస్వరూపయగు నఖిలబ్రహ్మాండశక్తియు మొత్తముమీఁద సదా మాఱక యొకేవిధముగా నుండునని మనకు విజ్ఞానశాస్త్రము నిరూపించుచున్నది. అటులయినచో, నేపదార్థమును లేక యున్నకాలమునందు, [5]వ్యక్తరూపముగల యీశక్తియంతయు నెచ్చట నెలకొని యుండెను? కొందఱు, నిర్గుణపరబ్రహ్మమునందు [6]లీనమై

1 జీవాత్మకుకారణమయిన. 2 మఱచుట. 3 శ్రేష్ఠులు. 4 ఒకరిచే ఏర్పఱుపఁబడినవి. 5 కంటికగపడు. 6 అణఁగినవై.

యీశక్తి [1]యవ్యక్తముగనుండెనని వచింతురు. ఆపక్షమందు భగవంతుఁడు కొన్ని వేళల యం దవ్యక్తుఁడై మఱికొన్ని వేళలందు వ్యక్తుఁడై కావలసియున్నది ; అనఁగా దేవుఁడుగూడ నొకస్థితినుండి [2]వేఱొండుస్థితికి మాఱేస్వభావముగలవాఁడని సిద్ధించును; అనఁగా భగవంతున కనిత్యత [3]యాపాదింపఁబడుచుండెను. చంచలమైన ప్రతిపదార్థమును వస్తుసమ్మేళనము వలనఁ బుట్టుచున్నది. ఇట్టి [4]జన్యపదార్థముల కన్నింటికిఁ నాశనరూపమగుమార్పు గలుగకమానదు. కావున భగవంతుఁడు నశింపవలసియుండెను; ఇది కేవల మసంగతము. కాఁబట్టి యెన్నండును సృష్టిలేనికాలమే గాన్పింపదు.

సభ్యులు సెలవిచ్చినయెడల నొకదృష్టాంతము చెప్పెదను. స్రష్టయు సృష్టియు ననునవి రెండు [5]సమదూర రేఖలు; ఆద్యంతములులేక యెచ్చోటఁగొల్చినను నొకదానికొకటి [6]సమానాంతరము గలిగి సాగుచుండెడు రెండు గీతలు. భగవంతుఁడు సర్వశక్తుఁడు, సర్వవ్యాపి, సర్వనియంత. ఈశ్వరసంకల్పముచేతనే యొక్కకల్పముతర్వాత మఱొకకల్పము అవ్యక్తమునుండి [7]యుత్పన్నమై, కొంతకాలము తనరారి, తిరిగి యవ్యక్తమునందే [8]లయమును బొందుచుండును. ఈపాఠమునే హిందుదేశమునఁ బ్రతిబాలుఁడు దనగురుసన్నిధిని

1 కంటికగపడక. 2 మఱొక. 3 వచ్చుచుండెను. 4 జన్మము నొందెడు. 5 ఇంగ్లీషున 'Parallel lines' అనియందురు. 6 ఎడము. 7 పుట్టి. 8 నాశమును.

ప్రతిదినమును బఠించుచుండును. "[1]భగవంతుఁడు పూర్వ కల్పమునందువలెనే యీసూర్యుని నీచంద్రుని స్మరించి సృజించెను." ఇప్పు డిదియే, [2]నవీనవిజ్ఞానశాస్త్రసమ్మతమై యొప్పుచున్నది.

ఆత్మనిత్యము.

నేనిచట నిలఁబడియున్నాఁడను. నేను నాకండ్లు మూసికొని మనసునందు "నేను, నేను, నేన"ని [3]భావనచేసినయెడల, నాకగపడుభావ మెయ్యది? శరీరభావమే. అలాగయినచో, 'నేను' అనునది చైతన్యములేని [4] భౌతికపదార్థములసంయోగమేనా? వేఱొండుకాదా? వేదములు "అట్లుకాదు" అని చాటుచున్నవి, "[5]చైతన్యశూన్యమైన వస్తుసంగతికాదు." 'నేను' అనునది శరీరమునందునివసించియున్న యొకజీవాత్మ. 'నేను' దేహమనుగాను. ఈశరీరమునశించును. నాకునాశనములేదు. ఇచ్చట నేనీదేహమునం దున్నవాఁడను; ఈదేహము నశించిపోయినపుడుగూడ నేను సదా జీవించుచునేయుండుదును. నాకుఁ బూర్వజన్మమునుగలదు. జీవాత్మ కేవలము [7]శూన్యములో నుండి సృజియింపఁబడలేదు; పలయందురా, సృష్టియనఁగాఁ

1 "సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్" అనిమూలము. 2 "సైన్సు" అని ఇంగ్లీషుపదమునకు సరియగు వ్యావహారనామము. 3 మనస్సునందు ఊహించుట. 4 పంచభూతములసంబంధమైన. 5 ప్రాణము, లేక జ్ఞానము, లేక చలనము లేని. 6 వస్తువులయొక్క సమ్మేళనము (కూడిక). 7 అభావము (లేనిది.)

బదార్థసం[1]యోగము; మఱి,సంయోగమంటే, తిరిగి యెప్పుడో [2]భావికాలమున క్షయమును బొందునదే యని యర్థము. కావున, నాత్మ సృష్టింపఁబడినయెడల,దానికి నాశనముకూడఁదప్పదు. కాఁబట్టి యాత్మ సృజింపఁబడినదికాదు. మఱియుఁ గొందఱు, సుందరములగు శరీరములు, బుద్ధిబలము, సర్వాంగపుష్టియునొంది సుఖవంతులయి జన్మించి సంపూర్ణారోగ్యమును ననుభవింతురు. అన్యులు [3]దుఃఖభాగులై పుట్టుదురు; అందుఁ గొందఱు కాలుసేతులులేనివారు; కొందఱు పుట్టువెఱ్ఱులు, వివేకహీనులునై జీవనము మహాకష్టముగ వెళ్లఁబుచ్చుచు, దైన్యతనొంది పెనఁగులాడుచుందురు. ఏమికారణము? వారెల్లరు సృజింపఁబడియుండిన పక్షమున, [4]న్యాయైకపరుఁడును, దయామయుండు నగు భగవంతుఁడు, సుఖగానొకరిని దుఃఖగామఱొకరిని సృజించునా? అతఁ డంతపక్షపాతియా? అదిగాక, యీజన్మమునందుఁ గష్టపడినవారలు ముందుజన్మమునఁ బూర్ణముగ సుఖంతు రనుకొందమన్నను వీసమైన మనశంకవదలనేలేదు; ధర్మపరుఁడును గరుణాశీలుండును నగుపరమేశ్వరుని పరిపాలనమందు [5]నీపుట్టుకయందుమాత్రము మనుజుఁడు దుఃఖభాగియేలకావలయును? ఇదియునుంగాక, భగవంతుఁడు 'సృష్టికర్త' యనినందువలన నభిప్రాయమేమి? [6]సృష్టివైపరీత్య

1. కూడిక. 2. రాఁబోవు. 3. దుఃఖమునుబొందువారై. 4. న్యాయమే ముఖ్యముగఁజూచువాఁడు, 5. జన్మము. 6. విరుద్ధకార్యములు.

ములకుఁ గారణ [1]మొండు చెప్పయత్నించుటకని యెంత మాత్రము తలంపరాదు, సర్వశక్తిమంత మగుదైవ[2]విఘటనమని మాత్రము చెప్పవచ్చునేకాని మఱొకకారణమున కవకాశమియ్యదు. కాఁబట్టి, చూడఁగానే దీనికి శాస్త్రముతోఁ [3]బ్రసక్తిలేదని [4]తెల్లమే. ఇఁక, మనుష్యుఁడు దాననుభవించుకష్టసుఖములవిషయమై, తన యీజన్మమునకుఁ బూర్వమే కారణము లుండితీరవలయును. ఈకారణములు దాను స్వయముగ జన్మాంతరమునఁ జేసికొన్నకర్మములే.

వంశపరంపరా సంబంధము.

మానసిక శారీరకధర్మములు తల్లిదండ్రులస్వభావస్వరూపములనుబట్టి సంతతివారలకుఁ [5]బరంపరఁగా సంటి వచ్చుచుండు నని చెప్ప రా? ఇచ్చట సమదూర రేఖలోయన రెండుస్థితిగతులుఁగలవు. మానసిక మొకటి; [6]ఆధిభౌతికము మఱియొకటి; మనోవ్యాపారముగలది యొకటి, [7]ద్రవ్యసంబంధము గలది మఱొకటి. ద్రవ్యమును, ద్రవ్యము చెందురూపాంతరములునుమాత్రమే 'మన'దనుదానికంతకును సరియైన సమాధానమగునేని, నాత్మ యొండుకలదని యూహింపఁ బనియే గానరాదు. కాని మనస్సంబంధియగునాలోచనాశక్తి [8]ప్రకృతినుండి బయల్వెడలెననుటకు హేతువును [9]నిరూపింప

1 ఒకటి. 2 ఏర్పాటు. 3 సంబంధము. 4 స్పష్టమే. 5 వంశక్రమమున. 6 పంచభూతములందుండునది. 7 పదార్థ. 8 జడము. 9 సమాలముగఁజెప్పలేము.

లేము. ఇదిగాక, తత్వశాస్త్రప్రకారము ‘[1]ఏకమేవాఽద్వితీయ’ మ్మను[2]నేకేశ్వరభావము తప్ప[3]కుండిన యెడల, [4]ఆధ్యాత్మికేశ్వరత్వముకూడ విధిగా [5]లోకాయతికమతమంతయుక్తియుక్తమే; దీనికంటెఁ దక్కువయభీష్టమైనట్టిదియును గాదు. పోనిండు; వీనిలోనేదియుఁ [6]బ్రకృతమున కక్కఱలేదు.

పూర్వజన్మసంస్కారము.

శరీరములకు వంశక్రమముగఁ గొన్నిగుణములు లభించునని యొప్పుకో మనము; గాని [7]యీపారంపర్యము శరీరాకారమునకుమాత్రమేసంబంధించును; అట్టిశరీరమునుండి యొకానొక మనోధర్మముత్పన్నమగును; ఆమనస్సునం దట్టివిశేషగుణము [8]సంక్రమించుటకుఁ దనదు[9]పురాకృతకర్మములే కారణము. జన్మాంతరవాసనగలయాత్మ [10]స్వజాతిసంబంధవశమునఁ దానావాసన నగపఱచుట కత్యంతసాధనమైన దేహమునందే జన్మించును. ఈగుణము పూర్ణముగ శాస్త్రసమ్మతమే; ఎందు

1 ఏకమేవ=ఒక్కఁడే, (దైవము), అద్వితీయం = రెండవది లేదు. 2 ఈశ్వరుఁ డొక్కఁడే యనుతలంపు. 3 అవశ్యకమైనచో (అనఁగా నిజముగ దేవుఁ డొక్కఁడే యుండునేని). 4 ఆత్మయందుండు ఈశ్వరత్వము. 5 నాస్తికమతము. 6 ఇచ్చటిసందర్భమునందు. 7 క్రమముగ వచ్చునది. 8 కలియుటకు. 9 పూర్వజన్మమున చేసికొన్న. 10 ‘యోగ్యం యోగ్యేనయుజ్యతే’ అనఁగా, ఆత్మ తన యనుపటివాసనను బ్రకటించుకొనుటకు ఏది అర్హమో అట్టిశరీరముతో కలియుచున్నది.

చేతననఁగా, నేవస్తువయినను నభ్యాసమువలననే యగునని శాస్త్రము విశదీకరించుచు; అట్టియభ్యాసము మఱలమఱలఁ జేయుఁ బ్రయత్నించుటవలన సిద్ధించును. దీనినిబట్టియే, యప్పుడుపుట్టినశిశువున కప్పుడే నిజస్వభావము లంకురించుట కీపౌనః[1]పున్యమే కారణమని యూహింపవలసియున్నది. ఈ స్వభావములెల్ల యీజన్మమునందే [2]యలవడినవికావు గావున, నవి పూర్వజన్మవాసనవలననే వచ్చితీరవలయును.

ఇంకొక శంక తోఁచుచున్నది; ఇదంతయు నిశ్చయమగునేని, నాపూర్వజన్మవృత్తాంత మేదియు నాకు జ్ఞప్తికిరాదేమి? ఈశంకను సులభముగాఁ దీర్పవచ్చును. ఇప్పుడు [3]నే నింగ్లీషుమాట్లాడుచున్నాఁడను. ఇది నామాతృభాషగాదు. వాస్తవముగా నామాతృభాషాపదము లేవియు నాబుద్ధియందుఁ బ్రకృతము గనపట్టవు. కాని యొక్కక్షణమాత్రము వానిని స్మరింపఁ జూచెదనా, యవి [4]శరపరంపరలుగ వచ్చిపడును. ఇందువలన నేమిదెలియుచునంటే, చైతన్యము మానససముద్రముయొక్క [5]యుపరిభాగమనియు, మనయనుభవములన్నియు దానిలోఁతులందుఁ బ్రోవుపడియున్నవనియును విశదమగుచున్నది. యత్నముమాత్రము సేయుఁడు, బింకముగఁ బోరాడుఁడు.

జన్మాంతరస్మృతి.

---

1 మరలమరలఁజేయు నభ్యాసమే. 2 వచ్చినవి. 3 వివేకానందస్వామి. 4 బాణములొకటి వెంబడిమఱొకటి వేవేగఁబోవునట్లు. 5 పైభాగము.

అవన్నియుఁ దిరిగివచ్చును. మీపూర్వజన్మచరితములుకూడ మీకు జ్ఞాపకమునకురాఁగలవు.

ఇదే సూటిగఁ జెప్పునట్టి చక్కనినిదర్శనము. ఏవాదమునకైనను బ్రత్యక్షానుభవమునకు సరిపడునదియే పరమప్రమాణము. ఇదిగో పందెమొడ్డి ఋషులు లోకమందంతటను జాటుచున్నారు.— "మేము [1]స్మృతిమహాంబుధిలోఁతుల నడుగంటఁగదలించురహస్యమును గనుగొంటిమి. అందుకొఱకు యత్నము సేయుఁడు, మీపూర్వజన్మవృత్తాంతములు పరిపూర్తిగ మీకు జ్ఞప్తికివచ్చును." ఇందువలననే హైందవుఁడు దా[2]నాత్మస్వరూపమని నమ్మును.

"[3]అవ్వానిని ఖడ్గము ఖండింపనేరదు. అవ్వానిని వహ్ని దహింపఁదగదు. అవ్వానిని జలము గరఁగింపఁజాలదు. అవ్వానిని గాలి యెండింపలేదు." ప్రతిజీవాత్మయు నొక [4]వలయమనియు, దానినడుము దేహమునందుఁ బ్రతిష్ఠింపఁబడినను దానికిఁ [5]గైవారమెచ్చటను గానరాదనియును హిందువులు నమ్మెదరు; మఱియు మృత్యువనఁగా నీవలయమధ్య మొకశరీరమునుండి మఱియొకశరీరమునకు మాఱుచుండుటయే యని వారియభిప్రాయము. ఆత్మ, జడపదార్థము

---

1 జ్ఞాపకమను మహాసముద్రము. 2 పరమాత్మయొక్క అంశము. 3 'నైనం ఛిన్దంతి శస్త్రాణి నైనం దహతి పావకః । న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః.' (భగవద్గీత.) 4 మండలాకారము. 5 మట్టు అంచు.

లచే బంధింపఁబడినదియునుగాదు. అది సహజముగా స్వతంత్రమైనది, బంధములు లేనిది, పవిత్రమైనది, స్వచ్ఛమైనది, పరిపూర్ణమైనది. కాని యెటులనో! యేలయో! తాను ప్రకృతిచే బద్ధమని తెలిసికొని శరీరమే తా నని భావించుకొనుచుండును.

[1]స్వేచ్ఛ, [2]పూర్ణత, [3]స్వచ్ఛతగలజీవుఁడు జడప్రకృతి కిట్లు దాసుఁడై పడియుండనేల? అనునది తరువాతిశంక. సంపూర్ణునకుఁ దానసంపూర్ణుఁడనుకొనుట కెట్లు

ఆత్మకు శరీరసంబంధము.

భ్రమింపశక్యమగును? హిందువులు తారీ ప్రశ్నమునకుజంకి "అఘ్యాదడుగరాదు" అని చెప్పునని మాతోఁ గొందఱనిరి. విచారణాశీలురుకొందఱు సంపూర్ణ[4]ప్రాయులయిన యొక్కరుఁడో పెక్కండ్రో జీవులను నిర్ధారణచేయుచు సమాధానింపఁగోరి, లోపము లగపడకుండఁగ శాస్త్రజటిలములగు పెద్దపదముల నుపయోగించుచుందురు. కాని పేర్కొనుట [5]విశదీకరించుటకాదు. ప్రశ్నమటులనే మాఱకయుండెను. సంపూర్ణుని సంపూర్ణతుల్యుఁడన నెట్లుశక్యమగును? నిర్మలమై సంపూర్ణమగుపదార్థమునకు నిజస్వభావమునందలి పరమాణువు పరిమాణముగల [6]కణమైనను మార్పుచెందుటెట్లు? కాని భారతీయుఁడు బహు

1 పరాపేక్షలేమి, కర్మబద్ధముగామి. 2 దైవగుణముల లోపము లేకుండుట, పరమాత్మసాదృశ్యము. 3 మాలిన్యమును బొరయని తేజస్సు, బ్రహ్మవర్చస్సు. 4 సమాను లనఁదగు. 5 విషయము మనసు నాటునటు వివరించుట. 6 లేశము.

నిష్కపటమైన [1]సద్భావముగలవాఁడు. అతఁడు [2]కుతర్కమున [3]మఱుఁగుపడుటకిష్టపడఁడు ; [4]మగతనమున వాదము నెదిరి నిలువఁజాలుధైర్యశాలి. వానిసమాధాన మేమనఁగా, “సంపూర్ణాత్మ తనను అసంపూర్ణునిగను [5]విషయసాంగత్య నిర్బంధములలోఁ జిక్కువడినవానిగను దానెట్లు దలంచుకొన వలసివచ్చెనో, నాకుఁ దెలియదు. కాని, అదెంత తెలియకున్నను [6]యథార్థము యథార్థమేగద. తనను దాను శరీరముగా భావించుకొనుట ప్రతివాఁడును దథ్యముగఁ దనమున మనం[7]దనుకొనుచుండున దే.” అది యట్లుండుటకుఁ గారణమేమో, శరీరములో నొకం డుండుటేలకో యతఁడు బోధింపఁబూనఁడు. అది యీశ్వరసంకల్పమని చెప్పుసమాధానము కూడ వివరణము కానేరదు. “నేనెఱుంగను” అని హైందవుఁడు వచియించినదానికంటె నిందు విశేషమేమియును గానంబడదు.

జన్మ రాహిత్యము.

సరే, మానవజీవము నిత్యము, నాశనరహితము, సంపూర్ణము, ననంతమునైనదే; మరణమనఁగాఁ జక్రమధ్యమువలెనుండు జీవము; దేహమునుండి దేహమునకుమాఱుచుండుటయే. పూర్వజన్మమున మనము చేసికొన్నకర్మములే మనవర్త

1 మంచిమనస్సు. 2 కుచ్ఛితచర్చ. 3 దాఁగుకొనుటకు.
4 పౌరుషముతో. 5 ఇంద్రియములతో సంయోగము గలిగి కట్టువడియుండుట. 6 కారణము తెలియనంతమాత్రమున వస్తువే లేదనుట సత్యమనిపించుకొ లేదని యర్థము. 7 ‘నేను చనిపోవుదును’ అనునప్పుడు ‘నేను’ అనగా శరీరమే యని వానితలంపు.

మానస్థితిని [1]నిర్ణయించుచున్నవి; ఇప్పుడు చేయుచున్నవి భావిస్థితిని నేర్పఱచును. ఆత్మ జన్మజన్మమునకును మృత్యువు మృత్యువునకును క్రమముగ [2]ముందునకు సాగుచునో, లేదా [3]తిరిగి వెనుకఁబడుచునో, సంసారమునందే తిరుగాడుచుండును. కాని యిచట మఱియొకశంక గలుగుచున్నది. మనుజుఁడు [4]ఝంఝావాతమునందు సముద్రతరంగముల మీఁదఁ గొట్టుకొనుచుండు చిన్నదోనెయేనా? నురుఁగుతోఁ బొంగిపైకెగయు కెరటములమీఁద నొకక్షణము తేలుచు, నుత్తరక్షణముననే [5]ఆవలించు [6]జలాగాధములంబడి తనశుభాశుభకర్మములకు [7]లోనై [8]కడలియలల నిటునటు [9]నిరంతరము [10]పొరలాడుచుండు నౌకయా మనుజుఁడు? లేదా, యెడతెగక [11]యుద్రేకించుచు, మీఁదికిఁ జొరఁబడుచు, వెనుదీయక త్రోసికొనిపడునట్టి [12]కార్యకారణరూపమగు మహాప్రవాహములో దుర్బలమును నిరాధారమునగు పాడువడవయా? లేకున్న, దారిలోఁ గ్రిందఁబడిన వానినెల్లయును నలఁగఁద్రొక్కుచుఁ, బతులం గోలుపోయినసతుల కన్నీరుగానక,

---

1 ప్రస్తుతము మన మనుభవించువానికిఁ గారణము లగుచున్నవి. 2 అభివృద్ధిఁ బొందుచునో. 3 క్షీణించుచునో. 4 వావగాలి. 5 పంగటించు. 6 నీటిలోఁతులంబడి. 7 అధీనమై. 8 సముద్రతరంగముల 9 ఎల్లప్పుడు. 10 పొర్లుచుండు, ఊఁగాడు. 11 విజృంభించుచు. 12 కార్యమగుటకు ముందు కారణ ముండితీరును; కారణము కార్యమును గాంచుచునేయుండును; కావున నిరంతరసంబంధముగలిగి ముందును వెనుకను బడుచుండు కార్యకారణప్రవాహమునందలి పడవ.

తల్లిదండ్రులులేనిబిడ్డల యేడ్పు నాలింపక దొరలుచున్న సృష్టిచక్రముక్రిందనున్న చిమ్మటపురుగా? అకటా! తలఁచుకొనిన హృదయము[1]కుంగిలుచున్నది. అయినను జేయున దేమియు లేదు, ప్రకృతిధర్మమట్లుండెను. ఏమియు నాశ లేదా? ముక్తిసాధన మేదియులభింపదా? యనునార్తధ్వని [2]నిరాశావిష్టములగు హృదయాంతరాళములనుండి వెల్వెడలుచుండెను. ఈమొఱ [3]పరమదయాపదమునకు వినఁబడెను. అంతట, సుఖాశాజనకములును, దుఃఖోపశమనములునగు నభయవాక్యములు చెవిసోఁక, వేదఋషిని బ్రేరేపింప నతఁడు నిలువఁబడి యెలుగెత్తి సింగపుబొబ్బతో లోకమునకంతకును నీసంతోషవార్తను జాటెను.— "వినుఁడు; [4]నిత్యానందస్వ

---

1 దిగఁబడు, కృశించు. 2 ఆశలేని. 3 దయామయుండగు భగవంతునకు. 4 "శృణ్వంతు విశ్వే అమృతస్య పుత్రా ఆయే ధామాని దివ్యాని తస్థుః। వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ ॥ తమేవ విదిత్వాతి మృత్యుమేతి। నాన్యః పన్థా విద్యతే ఽయనాయ."

అర్థము.—అమృతస్య=అమృతస్వరూపుఁడగు భగవంతునియొక్క, విశ్వే=అందఱు, పుత్రాః=బిడ్డలారా! శృణ్వన్తు=వినుఁడు. ఆయే=ఈ, దివ్యాని=ప్రకాశించునట్టి, ధామాని=స్థానములను, తస్థుః=ఆశ్రయించినవారలారా! (అని యర్థము.), ఆదిత్యవర్ణం=సూర్యతేజస్సుగల, తమసః=చీఁకటికంటె, పరస్తాత్=భిన్నమైన, మహాన్తం=గొప్పవాఁడైన, ఏతం=ఈ, పురుషం=దేవుని, అహం=నేను, వేద=తెలిసికొన్నాఁడను. తమేవ=వానినే, విదిత్వా=తెలిసికొని, మృత్యుం=మరణమును, అత్యేతి (అతి+ఏతి)=అతిక్రమించును

రూపునిబిడ్డలారా!దివ్యస్థాననివాసులారా!మీరును వినుండు. తమోఽతీతుండును భ్రమాతీతుండు నగునాపురాణపురుషుని నేనుగనుగొంటిని. వానినే తెలిసికొని మీరు చీటికిమాటికిఁ గలిగెడి యీమరణావస్థనుండి సేవింపఁబడుదురు." "నిత్యానందస్వరూపునిబిడ్డలారా!"—ఎంతమధురమైన నామమో! ఎంత యూశగొలుపునామమో! సోదరులారా! 'నిత్యానందస్వరూపుని[1]కుమారసులు' అనునీమధురనామముతో మిమ్ములను బిలవనిండు. హా! భారతీయుఁడు మిమ్ముఁ బాపాత్ములనుగఁ బిల్వ[2]నోర్వఁడు. మీరలు భగవంతునిపిల్లలరు; నిత్యానందమునకు భాగస్వాములరు;పవిత్రసంపూర్ణ జీవాత్మలరు;మీరు భూలోకదేవతలరు. పాపాత్ములా?మనుష్యు నట్లుపిలుచుటయే పాపము. మానవు లెల్లరకును, మహాపమానకరమగు దూషణము. సింగములారా!పైకిరండు; మీరు గొఱ్ఱెలనుభ్రాంతిని విదలింపుఁడు; మీరు నాశనమొందఁగనియాత్మలరు. మీరు [3]జడులరుగారు, మీరు శరీరములరుగారు; జడమైన ప్రకృతి మీకుదాసి; మీరుగారు ప్రకృతికి బానిసలరు.

ఇదేవిధముగ వేదములు ఘోషించును; దేనిని?[4]క్షమారహిత భయంకరశాసనసమ్మేళనమునుగాదు, కార్యకారణ

(నగుఁడు), అయానాయః=మోక్షమునకు, అన్యః=మఱియొక, పన్థాః=మార్గము, న విద్యతే=లేదు.

1 కొడుకులు. 2 సహింపఁడు. 3 అచేతనములు. 4 ఓర్పులేని భయమును గలిగించు చట్టములకలయిక.

రూపమైన[1] యపారకారాగృహముగాదు. కాని యీసమస్తశాసనములకుఁ బ్రభువైనవాఁడును, ప్రకృతిశక్తుల ప్రతిపరమాణువులోపలను వెలుపలను వెలుంగువాఁడును, నొకండుగలఁడనియును,[2] నతనియాజ్ఞవలన భూమండలమున గాలివీచుచు, నిప్పు రగులుచు, మబ్బులు కురియుచు, మరణము చరియించుచునుండెననియును వేదములు ఘోషించును. అట్టివాని స్వభావమేమి? అతఁడు సర్వవ్యాపి, నిర్మలుఁడు, రూపరహితుఁడు, సర్వశక్తిమంతుఁడు, దయామయుఁడు. "[3]నీవే మా తండ్రివి; నీవేమాతల్లివి; నీవే మా ప్రియమిత్రుఁడవు; నీవే సర్వశక్తికి మూలాధారుఁడవు; మాకుశక్తినిమ్ము. ప్రపంచభారమునెల్ల వహించువాఁడవునీవే, ఈజీవముయొక్క చిన్నబరువును మోయ మాకు సాయపడుము!" అని వేదర్షులు గానముచేసిరి. అతనిని మనము భజించుటెట్లు? భక్తిచేత. "ఈజన్మమునఁగాని రాఁబోవుజన్మమునందుఁగాని యున్నింటి

ఈశ్వర స్వభావము

1 దరిలేని చెఱసాల. 2 శ్లో. భయాదస్యాగ్నిస్తపతి భయాత్తపతిసూర్యః, భయాదింద్రశ్చ వాయుశ్చ మృత్యుర్ధావతి పంచమః. అనఁగా, ఇతని (దేవుని) భయమువలన అగ్ని మండును; (ఇతని) భయమువలన ఇంద్రుఁడును వాయువును (వర్షించును, వీచును) అయిదవవాఁడగు మృత్యువు పఱుగిడును. ఈశ్లోకాభిప్రాయమునే పైమాటలు స్ఫురింపఁజేయును. 3 శ్లో. పితా త్వం మాతా త్వం దయితతనయస్త్వం ప్రియసుహృత్, త్వమేక త్వం మిత్రం గురురసి గతిశ్చాసి జగతాం,

కంటె నెక్కుడుప్రియమైన [1]యొక్కండుగ మనము వానిని బూజింపవలయును.

వేదములందుఁ బ్రతిపాదింపఁబడునట్టి భక్తియోగ మిదియె. భూలోకమునం దవతరించిన భగవంతుఁడని హిందువులు నమ్మిన శ్రీకృష్ణునిచే, ని దెంతసంపూర్ణముగ వివరింపఁబడి యుపదేశింపఁబడెనో చూతము.

మనుజుఁడు, నీటిలోఁ బెఱిగినను నీటిచే నెన్నండును దడియని తామరాకువలె, నీప్రపంచమునందు జీవయాత్రను నలుపవలయునని శ్రీకృష్ణుఁ డుపదేశించెను. కావున మానవుండు భూమియం దట్లే సంచరింపవలయును.—తన[2]హస్తములను గర్మాధీనముగను, దనహృదయమును నీశ్వరాధీనముగను జేయవలయును.

ముక్తి మార్గము.

ఇహలోకమునఁగాని పరలోకమునఁగాని ఫలము

త్వదీయ స్త్వద్భృత్య స్త్వత్పరిజన స్త్వద్గతిరహమ్, ప్రపన్నశ్చైవంసత్యాహమపి తవైవాస్మి హి భరః." అనఁగా, తండ్రివి, తల్లివి, భార్యవు, కుమారుఁడవు, ప్రియస్నేహితుఁడవును నీవే; మిత్రుఁడవు, గురుఁడవు, జగద్గతివియు నీవే, నేను నీవాఁడను, నీభృత్యుఁడను, నీపరిచారకుఁడను, నీవు గతిగలవాఁడను; నే నిట్లాప్రకారముగా నీ పడియుండినప్పటికిని భారముగుచున్నాఁడనుగదా. 1 ఒకవస్తువుగ. 2 తనహస్తములచే పనులన్నీ చేయుచున్నను హృదయము ఈశ్వరునియందు లగింపవలయునని యర్థము. రామకృష్ణపరమహంస.—"నీళ్లకుండను నెత్తిమీఁదఁ బెట్టుకొని పోవుచుఁ దనతోటివారితో మాటాడుచున్నను, యువతి తన

నాశించి దేవుని భజించుట యుక్తమగును గాని, యితరఫలాపేక్ష లేక కేవల భగవదారాధనమే ఫలముగా

భక్తి

భజించుట సర్వోత్తమము. [1]"ఈశ్వరా, నేను ధనమును గోరను, విద్య నపేక్షింపను; సంతానమును స్మరింపను. నీ యిష్టమేని, గష్టశతములనైన [2]నోర్తును; కాని దీనిని మాత్రము నాకుఁ [3]బ్రసాదింపుము.— భక్త్యైకబుద్ధితో నిష్కపటముగను [4]నిరాసంగముగను నిన్ను సేవించునట్లు మాత్రము నన్ననుగ్రహింపుము" అని ధ్యాన శ్లోకముదనరారు. శ్రీకృష్ణుని ప్రియశిష్యుండును నప్పటి భరత దేశచక్రవర్తియు నగు యుధిష్ఠిరుండు శత్రువులచేఁ [5]బరాజితుఁడై స్వరాజ్యమును గోలుపోయి, భార్యతో హిమాలయపర్వతములందొక యడవిలో శరణు వొందవలసివచ్చెను. అప్పుట వాని నొకరోజున "నీవు పరమధార్మికోత్తముఁడవై

నీళ్లకుండపై నెట్లు ధ్యానముంచునో, అట్లే నీవును తాను ప్రపంచము నందుండి సంసారము చేయుచున్నను, సదా భగవంతునిపై ధ్యానముంచ వలయును." అని పలికెను. 1 శ్లో. "న ధనం న జనం న సుందరీం కవితాం వా జగదీశ కామయే, మమ జన్మని జన్మనీశ్వరే భవతాత్ భక్తిరహైతుకీ త్వయి." అనఁగా, ఓ జగదీశ! నేను ధనమును గాని, జనమును (సంతానము మొ॥) గాని సుందరకవిత్వమును గాని కోరను గాని ప్రతిజన్మమునందును నాకు ఈశ్వరుఁడవైన నీయందు నిర్హేతుకమైన భక్తి కలుఁగుఁగాక. 2 సహింతును. 3 అనుగ్రహింపుము. 4 ఫలాసక్తి లేకుండ. 5 ఓడింపఁబడినవాఁడై. 6 పోఁగొట్టుకొని.

యుండియు నీవింతదుఃఖ మేలయనుభవింపవలెనన్నావో? అని రాణి ప్రశ్నించెను. అంతటఁ జక్రవర్తి [1]"ప్రాణేశ్వరీ, హిమాలయపర్వతములను జూడుము. [2]ఎంతమహాత్తుగ నెంతరమ్యముగనున్నవో! వానిజూడ నాకుఁ గడుఁబ్రీతి. అవి నాకేమియుఁ నియ్యవు; కాని యుదారములును రమణీయములు నగువానిని బ్రేమించుట నాస్వభావము; గనుక, నేను [3]మనసార వానిని బ్రేమించెదను. ఆలాగుననే, నేను భగవంతుని భజియింతును; అతఁడు సౌందర్యమునకెల్ల యునికిపట్టు; ఔన్నత్యమునకెల్ల [4]పట్టుకొమ్మ. సేవింపఁదగిన పరమవస్తువతండే, మఱొండుకాదు. అతనినిబూజించుట నాస్వభావము, గనుక నేను భజియింతును. నే నేపదార్థమును బ్రార్థింపను; నే నెద్దానినిగాని యడుగను. యతఁడు దన [5]యిచ్ఛవచ్చినచోట నెచ్చటనైనను, నన్నుంచునుగాక; నీట

---

1 శ్లో. నాహం ధర్మఫలాకాంక్షీ రాజపుత్రి చరామ్యుత, దదామి దేయమిత్యేవ యజేయష్టవ్యమిత్యుత, ధర్మ ఏవమనః కృష్ణే స్వభావాచ్చైవమేధృతమ్, ధర్మవాణిజ్యకో హీనో జఘన్యోధర్మవాదినామ్. మహాభారతము, వనపర్వము, 31-వ అధ్యాయము తాత్పర్యము. రాజపుత్రీ! నేను ఫలమునుగోరి ధర్మము నాచరించుటలేదు; కాని యియ్యఁదగినదని దానమిచ్చుచున్నాఁడను, యజ్ఞము చేయఁదగినదని యజ్ఞముచేయుచున్నాను; కృష్ణునియందు ధ్యానముంచుట ధర్మమే యని స్వభావముననే చేయుచుంటిని; ధర్మమును అమ్ముకొని బ్రదుకువాఁడు హీనుఁడు, ధర్మవాదులలోనెల్ల అధముఁడు (నింద్యుఁడు).

2 ఘనముగ. 3 తృప్తితీరునట్లు. 4 ఆధారము. 5 ఇష్టము.

ముంచినను బాలముంచిననుసరే; నిశ్చలభక్తిగలిగి నిన్నుం గూడనై వానినిగొలుతును. నేను లాభనష్టములఁ బరిశించి భక్తివర్తకమును బెట్టఁజాలను" అని మాఱుపలికెను.

ఆత్మ భగవత్స్వరూపమనియుఁ, బ్రకృతిబంధమునకు మాత్రము గట్టువడియుండెననియు, బంధములు తెగి, విడిపోవునపుడు [1]పరమాత్మప్రాప్తపదవి ప్రాప్తించుననియును వేదము లుపదేశించుచున్నవి. అందువలననే యీమహాపదవిని ముక్తియనియు మోక్షమనియు వ్యవహరింతురు:—అనఁగా స్వచ్ఛందత, కర్మబంధములనుండి విమోచనము, మృత్యుదుఃఖములనుండి నివారణము.

ముక్తి నిరూపణము.

ఈకర్మబంధము భగవంతుని కటాక్షమువలననే ఛేదింపఁబడును. అట్టికారుణ్యము పరిశుద్ధాత్ములకే లభించును. కావునఁ జిత్తశుద్ధియే భగవదనుగ్రహమునకుఁ [2]బాత్రమగును. [3]బాపురే! దయారసమెట్టుప్రసరించుచుండెనో! ఆతండు పరిశుద్ధహృదయులకుఁ దానై సాక్షాత్కరించును. నిర్మలుండును నిష్కళంకుండు నగునరుండు భగవంతుని-ఎప్పుడో కాదు-ఈజన్మమునందేచూడఁగల్గునుగదా! అప్పుడుమాత్రమే, యప్పుడే [4]హృదయకౌటిల్యమంతయుఁ దిన్ననగును; అప్పుడు

హిందు మతసారము.

1 అన్నిటికంటె గొప్పపదవి. 2 యోగ్యము. 3 ప్రశంసను దెలుపును. 4 కృత్రిమము.

సర్వసంశయవిచ్ఛేదమగును. మానవుం డంతట, ఘోరములగు[1]జననశాసనముల కెన్నండును నాటబొమ్మగా నేరఁడు. ఇదియే హిందుమతమున [2]కాయువుపట్టు, గుండెకాయ, ప్రాణాధార మగు ప్రధానభావన. భారతీయునకు మాటలతోడను వాదములతోడను బ్రదుకఁబనిలేదు. సాధారణేంద్రియగ్రాహ్యములకంటెఁ [3]బరసత్త్వము లుండునేని నతఁడు వాని నెదుర్కొని ముఖాముఖి పోరాడును; [4]విషయాతీతం బయిన జీవాత్మ యొండు తనయం దుండునేని, దయాసింధు[5]వగు[6]సర్వతోముఖమైన పరమాత్మ యొండుగలఁడేని దిన్నఁగ నతనియెదుటికిఁ బోవును. భగవాను నతఁడు చూచితీరవలయును. అంతఁగాని సంశయమెల్లయు నిర్మూలములుగావు. కాఁబట్టి యాత్మవిషయమై, యీశ్వరవిషయమై హైందవయోగిచెప్పునట్టి మహాప్రమాణ మేమందురా, [7]"నేను బరమాత్మనుజూచితిని, నేను భగవంతుని దర్శించితిని" అనియే. పరమాత్మప్రాప్తత కిదే లక్షణము. హిందుమతమునందు నిరర్థకవాగ్వాదములును, నిష్ఫలసిద్ధాంతబోధనములును గానరావు; కాని సాక్షాత్కారసాధనమే; హిందుమతము దేనిని విశ్వసింపుమనదుగాని సాధించి యనుభవమునకుఁ దెమ్మని బోధించును.

---

1 పుట్టుక. 2 మర్మస్థానము. 3 గొప్పసత్యములు. 4 ఇంద్రియములకంటె వేఱయిన. 5 సముద్రము. 6 అంతట ప్రవహించెడు. 7 'వేదాహమేతం పురుషం మహాన్తమ్'—వేదము.

ఇవ్విధమున, వారి మతమునందలి యుద్దేశమంతయు నిరంతర ప్రయాసమున సంపూర్ణజ్ఞానమును సంపాదించి, దివ్యత్వమును బొంది, భగవంతునిజేరి భగవంతుని గనులారఁ జూచుటయే. తనను సృజియించినయీశ్వరుఁ డెట్లు సంపూర్ణుఁడో, దేవునిదగ్గరి దర్శించి యట్లు సంపూర్ణ[1]తను నరుఁడు గనుటయే హిందుమతమై వెలయును.

నిజమైన సుఖము.

ఇఁక సంపూర్ణతనుబొందిన మనుజునిస్థితి యేమి? అతఁ డఖండానందజీవన మనుభవించును; అతఁ డనంత సంపూర్ణానందమును గ్రోలును — దేవుని సాక్షాత్కరించుకొని నరుఁడు దా ననుభవింపగవలసినసుఖ మిదియే — భగవంతునితోఁ గూడి యాబ్రహ్మానందమును బొందును. ఇంతవఱకు హిందువులందఱు నేకీభవింతురు. హిందూదేశమునందలి మతములకన్నింటికి నిది [2]సామాన్యమతము.

కాని యిప్పుడొక శంక పుట్టుచున్నది.— సంపూర్ణత్వ మఖండమగునది; ఈయఖండతకు రెండుమూడను [3]ఖండవ్యవహార ముండనేరదు. దాని [4]కేగుణములు నుండనోపవు.

1 ఏవిధమునఁ జూచినను లేశమైనను లోపములేమి. 2 ఏమార్గముచేనైన నీశ్వర సాక్షాత్కారము చేసికొనుట. 3 ఖండమనఁగా వస్తువులలో నొకభాగము; ఇట్టిభాగము లనేకములు కావచ్చును. కావున నవి రెండు మూడు నూరు, కోటియనుగానవగలవి. ఇట్టిగణనాతీతమైనదే యఖండవస్తువు. 4 సత్వరజస్తమఆదిగుణములు.

అదొక[1]వ్యక్తి కాఁజాలదు. *కాఁబట్టి జీవాత్మ సంపూర్ణత్వము నఖండత్వమును జెందునపుడు, అయ్యది బ్రహ్మముతో నైక్యముకావలసియుండును; మఱియు నీశ్వరుని సత్యముగను సంపూర్ణుఁడుగను [2]స్వస్వభావసత్వములు గలవానిగను దెలిసికొనును—నిరంకుశ నిష్కళంక సచ్చిదానంద మూర్తియని గుర్తించును.—దీనినిగుఱించి మనము మాటిమాటికిని [3]వ్యక్తినాశనమనియు, నది తాయిగానో రప్పగానో యగునవియును బలికెదముచుంటిమి. గాయ మెన్నండు నెఱుంగనివాఁడు మచ్చలనుజూచి పరిహాసించును.

అట్టిస్థితియేమియుఁగాదు; చెప్పెద వినుండు.—ఈ యల్పశరీరముగోని చైతన్యము నెఱుంగుట సుఖమగునేని,

1 రూపముగలది. 2 ప్రకృతిపురుషు లను రెండుఅంశములుగలవాఁడు. ప్రకృతి లేక మాయ-లవ సృష్టియంతయు గలుగుచుండును. కాని మాయాపురుషునిగలని సృష్టికిఁ గారణమగును. (భగవద్గీత 12-వ అధ్యాయము చూడుఁడు.— ప్రకృతి పురుష విభాగ యోగము). 3 జీవాత్మ. * 'బ్రహ్మవిత్ బ్రహ్మైవభవతి.'—బ్రహ్మము దెలిసికొన్నతర్వాత ఆత్మ బ్రహ్మమునందే కలిసిపోవును. బ్రహ్మైక్యము నెఱుంగని యజ్ఞానులు వ్యక్తినశించి పిదప మన్నో, తాయియో, రప్పయో యగును, గావి సాయుజ్యమెట్లుగల్గునని పరిహసింతురు. అందులకు స్వామి చక్కఁగ నచ్చునట్టి సమాధానమిచ్చెను.—ప్రణయ మెప్పుడు అనుభవించనివానికి మచ్చనుజూచిన నవ్వుగనుండును. అట్లే దేవుని చూచి యెఱుఁగనివాఁడు దైవసాక్షాత్కారము నాక్షేపించుచుండును.

రెండుశరీరములలోని చైతన్యమును దెలియుట సుఖతరము కావలయును; ఇట్లే, క్రమముగ శరీరములసంఖ్య హెచ్చిన కొలఁది నందుఁగల చైతన్యముతోడనే సుఖపరిమితికూడ హెచ్చుచుండును. కావున నంతిమోద్దేశమగు సుఖపరిణామము సకలజగచ్చైతన్యమునెఱింగినపుడే లభించును.

బ్రహ్మైక్యము

కాఁబట్టి, యనంతమైనయీవిశ్వమంతయు నేననే జ్ఞానమును (అనఁగా బ్రహ్మజ్ఞానమును) సంపాదింపవలయు నన్న, దుఃఖ[1]భాజకమగు కారాగృహమును బోలు నీయల్పశరీరమునందలి యహంభావము మాసిపోవలయును. అప్పుడు, నేనాత్మ[2]సాయుజ్యమును బొందునప్పుడే, మృత్యువు నశించును; అప్పుడు, నేనానందైక్యమును బడయునపుడే దుఃఖము నశించును; అప్పుడు, నేను జిద్రూపముతో నేఁభవించు నప్పుడే సకలదోషములు నశించును. ఇదియే కావలసియున్న శాస్త్రసమ్మతమగు పరిష్కారము. శరీరాహంభావము కేవలము భ్రాంతియనియు, [3]దత్త్వమరయ, నా[illegible] ప్రకృతియనెడునవిచ్ఛిన్న[4]మహోదధియందు నిరంతరవికా

---

1 దుఃఖమును కలిగించు. 2 బ్రహ్మైక్యము. 3 యథార్థము.
4 ఎడతెగని మహాసముద్రము. అనఁగా శరీరము పృథివీసంబంధమే గావునఁ బుట్టుచు గిట్టుచు ఎల్లప్పుడును వికారములను బొందుచునే యుండును; ఆత్మ అట్లుగాదు; ఆత్మ చివరకు పరిపక్వమై దేహములను చాలించి బ్రహ్మైక్యమును బొందునని భావము.

ములనొందుచున్న యల్పశరీర మొక్కండేయనియు, నా
రెండవ ప్రతిరూపమగు జీవాత్మతో ముఖ్యపరిసమాప్తి
[1]యద్వైతమే (అనఁగా బ్రహ్మైక్యము) యనియును నాకు
విజ్ఞానశాస్త్రము నిరూపించుచున్నయది.

శాస్త్రమనఁగా వేఱొండుగాదు; అద్వైతమును గనుంగొనుటయే, బ్రహ్మసాధనమే. ఏశాస్త్రమైనను సంపూర్ణా[2]వధిని బొందఁగానే, దానిపురోభివృద్ధి శాంతింపవలసి యుండును; ఏలయన నెంతవఱకది యభివృద్ధిఁ గాఁదగియుండునో యంతపర్యంతము నభివృద్ధిపూర్తియైనచో నటపైని వృద్ధియుండదు; అంతతో నిలిచిపోవును. చూడుఁడు; రసవాదశాస్త్రము, ఏమూలద్రవ్యముచే మిగిలినపదార్థములన్నియుఁ జేయఁబడునో, దాని నొకపరి దెలిసికొన్నతర్వాత నంతకంటె ముందుకు సాగిపోఁజాలదు; అదియే దాని చరమావధి. ప్రకృతిశాస్త్రము, ప్రకృతిశక్తులన్నియు నేమూలాధారశక్తియొక్క వికారస్వరూపములే యగునో యట్టి శక్తిని సాధించి తనకార్యము నెఱవేర్పఁగల్గినపిదప ముందునకుఁ గొనలుసాగింపనేరక యాగిపోవును. మతవిద్యకూడ, మహాజగత్ప్రళయమునందే యాత్మ [3]పసిమిచెడక నిలిచియుండునో, సదా వికారమునుబొందుచుండు ప్రపంచమునకంతకు నెవండు నియతాధారభూతుండో, సమస్తజీవాత్మలు నేపర

1 జీవేశ్వరుల కైక్యముబోధించు మతము. 2 హద్దు. 3 కాంతివిహీనముగాక.

మాత్మయొక్క భ్రమాత్మకస్వరూపములో యా[1]పరాత్పరుని దెలిసికొనఁగానే, సంపూర్తియగును. ఇటులనే [2]బహుత్వద్వైత[3]ములద్వారా కాని కడపటిదైన యద్వైతము సిద్ధింపదు. మఱి యింతకంటె వృద్ధికానేరదు. శాస్త్రము[4]పై శాస్త్రము మరలమరల గ[5]వేషించినను, సకలజ్ఞానమునకును గమ్యస్థానమిదియే.

ఎల్ల శాస్త్రములు, తుదకు[6]పర్యవసానమునకే రాక తీరదు. ఇంద్రియగోచరమగు[7]వస్తుజాతమంతయు నొకమూలాధారశక్తియొక్క [8]వ్యక్తిస్వరూపములే కాని క్రొత్త సృష్టి గాదనియే శాస్త్రము బోధించుచుండెను. భారతీయుఁడు దాను తరతరములనుండి తనహృదయమున నమ్ముచున్నదియే, యిపుడు మఱింత ప్రబలభావతో నవీనశాస్త్ర[9]పరిష్కారములవలనఁ గలుగు మఱింతబుద్ధివికాసములో, నేర్పఁబడుచున్నదని మాత్రము పొంగుచున్నాఁడు.

ప్రపంచము క్రొత్తదికాదు.

వేదాంతమహాశయములనుండి యిపుడు పామరమతమునకు దిగిచూతము. భారతదేశమునందు బహుదేవతలను

---

1 ఈశ్వరుని. 2 అనేకత్వవాదము. 3 జీవాత్మ పరమాత్మలకు భేదముగల్పించు మతము. 4 ఒకశాస్త్రముతరువాత మఱియొక శాస్త్రము. 5 వెదకినను. 6 ఫలితమునకు. 7 వస్తుసముదాయము. 8 జాతికానిది — ఉదా. గోవు వ్యక్తిస్వరూపము, గోత్వము (గోజాతి) జాతిస్వరూపము. 9 సిద్ధాంతములు.

పామరబోధ.

నమ్మశక్యమతమే లేదని నేను మున్ముందుగనే చెప్పఁగలను. ప్రతిదేవాలయమునందును, నెవండుగాని ప్రక్కనునిలువంబడి చెవియొగ్గివినినయెడల, నర్చకులు సర్వవ్యాపకత్వము లోనుగాఁగల భగవన్నామ గుణాతిశయముల నన్నింటిని విగ్రహములయెడఁ బ్రయోగింపఁ గనుంగొనును. ఇయ్యది బహుదేవతార్చనమతము గాదు; అదిగాక, దేవతలు పెక్కుండ్రు కల్గియందొకని [1]నధిదైవతముగ నమ్ము (అధిదైవతమతము) మతమన్నను వలను పడదు. "గులాబిపుష్పమును మఱేపేరుపెట్టిపిలిచినను యథాపూర్వముగనే మధురముగఁ బరిమళించును." నామములు సమా[2]ధానములు కావు.

నాచిన్నతనమునం దొకప్పుడు క్రైస్తవమతబోధకుం డొకఁడు హిందూదేశమునం దొకజనసంఘమున కుపదేశించుచుండఁగా వినినట్లు నాకు జ్ఞాపకము. వారలకుఁ జక్కని సంగతులనుజెప్పుచు నతఁడు "నాబెత్తముతో మీవిగ్రహమునుగొట్టినచో నదేమిచేయఁగల్గును?" అని ప్రశ్నింప వెంటనే యాసంఘమునం దొక్కఁడు తటాలున "మీదేవుని నిందించినయెడల నతఁడేమిసేయఁగలాఁడు" అని యెదిరించెను. ఉపదేశికుఁ డంతట "నీవుమరణించినప్పుడు

1 ఇష్టదైవమనియు కుటుంబదైవమనియు జనులు వ్యవహరింతురు. 2 సందేహములు తీర్చునవి.

శిక్షింపఁబడుదువు" అని బదులుపలికెను. "అటువలెనే నా విగ్రహము నీవుమరణించినపుడు వచ్చి నిన్నుశిక్షించును." అని హైందవుండెత్తిపొడిచెను. పండ్లవలనఁగదా చెట్టునకుఁ బ్రతీతివచ్చును. విగ్రహారాధకులని వాడుకపడిన వారలలోఁ గొందఱను బ్రత్యక్షముగఁజూచియుంటిని. నీతినుత భక్తివిషయములఁ వారలకుసాటి నేనెచ్చటనైననుగానను; అంతఁ గొంతతాళి నాలో నేనిట్లు తర్కించుకొందును.— "పాపమువలనఁ బూజ్యతగల్గునా?"

మూఢభక్తి; విగ్రహారాధనము.

మూఢభక్తి మానవునకు గొప్పశత్రువు; మనోదురభిమానము దానికంటెనుజెడ్డది. క్రైస్తవుఁడు గుడి కేంపులకుఁ బోవలయును? అచటి మతచిహ్నముగు [1]'శిలువ' యేల పవిత్రమైనది? ధ్యానసమయమున మొగము నాకసమునకుఁ ద్రిప్పుటేటికి? [2]'కాథలిక్' దేవళమునందుఁ బెక్కువిగ్రహములున్న నేమి? 'ప్రొటెస్టెంటు'ల మనస్సులలో ధ్యానవేళయందనేకాకృతులుతోఁపడఁ గారణమేమి? ప్రియసోదరులారా,

---

1 క్రీస్తును బంధించి చంపిన + గురుతుగలకొయ్య, శత్రువులిట్లుదంపినను ప్రజలపాపముల వలనఁ డనుభవించి మూడవరోజున బ్రదికి లేచెనని చెప్పుదురు. 2 'కాథలిక్' మతము, ప్రొటెస్టెంటు మతమును క్రైస్తవమతములే. మొదటిది 'రోమునురాజ్యముప్పటి నుండియుఁగలదు; రెండవది దీనిని వ్యతిరేకముగఁ గొన్నివిషయములను జర్చించి తిరుగుబాటొనరించినది. 3 ప్రతిమలు.

మన మూపిరివిడువకుండ నెట్లుండలేమో, యట్లే మానసిక ప్రతిమ లేర్పడకుండ దేనినిగాని యాలోచింపఁజాలము. [1]సం సర్గవిశేషమువలన మూర్తిమంతమగు విగ్రహము మనోభావము నుదయింపఁజేయును; అట్టి మనోభావన విగ్రహమునందు దృష్టినిలుపును; ఇట్లు రెండును బరస్పరసాపేక్షకములగుచున్నవి. కావుననే హైందవుఁడు పూజవేళ బాహ్యచిహ్నము నుపయోగపఱచును; తాను ధ్యానించుపరమాత్మపైఁ దనమనస్సును నిశ్చలముగనిలుపుట కది సాయపడునని మీకుఁ దెలియఁజెప్పును. విగ్రహము దేవుఁడుకాదనియు సర్వవ్యాపికాదనియును మీకు దెలియునట్టి యతనికిని దెలియును. ఇంతేల? చాలమందిజనులకు, నిజముగ రమారమి ప్రపంచమునకంతకును, సర్వవ్యాపకత్వ మెంతకొలగలదని బోధపడును? [2]ఊఁటకయే, యదొకమాట, నొకగుర్తుగా మాత్రము కనఁబడును. దేవుఁడు ప్రత్యేకప్రమేయుండా? కానిచో, మనము సర్వవ్యాపియనుమాట నను[3]వదించునపుడు మనము విస్తరించియుండు నాకాశమునో యవకాశమునో (నభోమండలమునో భూమండలమునో) యంతవఱకే తల పోయుదుము.

• 1 సంయోగము—మనకు విగ్రహమునందు లగించుట. 2 ఇట్టివాఁడనియు నిట్టివాఁడనియును, పాలుపొత్తుగ నెఱుంగ శక్యుఁడౌయనిభావము. 3 అనువృత్తిచేయు, మరలఁజెప్పు.

ఏదోయొకవిధమున, [1]మనోనిష్ఠ వ్యాపారధర్మములచే, నప్రమేయతను భావ[2]నచేయుటకు, నీలాకాశముయొక్క యాకారముతోడనో, మహాసముద్రముయొక్క రూపముతోడనో పోల్చుకొని, మనయభిప్రాయములను పరిపెట్టుకోవలసియుండును. అదేరీతిగ మనము పవిత్రతను భావనసేయుటకు దేవాలయము యొక్కయో 'మ[3]సీదు' యొక్కయో లేక 'శిలువ'యొక్కయో ప్రతిమతో మనస్సును ల[4]గ్నముచేయుట స్వభావమైయున్నది. హిందువులు పవిత్రతను, బరిశుద్ధతను, సత్యమును, సర్వవ్యాపకతను, మఱియు నిట్టియితరభావములను వేఱువేఱు ప్రతిమలతోడను వేర్వేఱురూపములతోడను సంబంధింపఁ జేయుచుండిరి. కాని యీభేదముగలదు; ఇతరులు తమజీవితమునంతను దమ యాలయప్రతిమకొఱకే ధారవోయుచుందురు, వారంతకంటెఁ బయికిలేవరు; ఎందుచేతనంటే, మతమనఁగా వారికభిమతమైన యేవో కొన్నిసిద్ధాంతములను సమర్థించి సాధించుటకుఁ దగిన జ్ఞానసంపాదనయును, దమతోడిజనులకుఁగావలయు నుపకారము నొనరించుటయును; వారి కిదియే మతము. హిందుమతమన్ననో యట్లుగాదు; హిందుమతముయావత్తు దైవసాధనయే పరమార్థముగ నెంచును. మనుష్యుఁడు దాను బరబ్రహ్మమును సాక్షాత్కరించుకొని

1 మనసుసంబంధుగల క్రియాగుణములు. 2 ఊహించుటకు. 3 తురకగుడి. 4 తగిలించుట.

బ్రహ్మత్వమునే పొందవలసియున్నది; ఆలయములు, విగ్రహములు, మందిరములు, గ్రంథములును వాని[1]యాథార్థ్యాత్మిక బాల్యమునందుఁగల్గు నూఁత[2]కంబములే, సహాకారులు మాత్రమే కాని యతం డుత్తరోత్తరాభివృద్ధి గనుచునే యుండవలయును.

అతం డెచ్చటఁగాని నిలువరాదు. "[3]బాహ్యపూజ, ప్రతిమార్చనము చిట్టచివరిదశ; అభ్యుదయముకొఱకుఁ గోరుచు మానసికధ్యాన మొనరించుటమధ్యమదశ; ఉత్తమదశ యీశ్వరుఁడు ప్రసన్నుఁడైనపుడే" యని వేదములు ప్రతిపాదించుచున్నవి. పరికింపుఁడు; విగ్రహాభిముఖుఁడై మోఁ[4]కరించునట్టి యానిశ్చలభక్తుఁడే మీకిట్లు నివేదించును.—"[5]సూర్య చంద్ర నక్షత్రము లతనిని (భగవంతుని) గనుపింపఁజాలవు;

ఆధ్యాత్మిక దశావిభాగము.

1 ఆత్మ్నలనఁ గలిగిన. 2 సాహాయ్యముచేయు స్తంభములే. 3 శ్లో. ఉత్తమో బ్రహ్మ సద్భావో ధ్యానభావస్తు మధ్యమః, స్తుతిర్జపోఽధమోభావో బహిఃపూజాఽధమాధమా.— మహానిర్వాణతంత్రము 4-వ ఉల్లాసము. అనఁగా 'బ్రహ్మసాక్షాత్కారము ఉత్తమము, మానసికపూజ మధ్యమము; స్తోత్రజపములు అధమము, బాహ్యపూజమిక్కిలి అధమము' అని యర్థము. 4 మోఁకాళ్లను నేల కాని నమస్కరించు. 5 శ్లో. న తత్ర సూర్యోభాతి, న చంద్రతారకమ్, నేమా విద్యుతోభాంతి, కుతోఽయమగ్నిః, తమేవభాన్తం అనుభాతిసర్వమ్, తస్యభాసా సర్వ మిదం విభాతి.— కఠోపనిషత్తు. అనఁగా.—అచ్చట, సూర్యుఁడు ప్రకాశింపనేరఁడు; చంద్రుఁడు న

ఆ మెఱుపైనఁగూడ నతని నగుపఱుపలేదు; ఏల! ఆ యగ్ని హోత్రుఁడే చాలఁడు: ఆమహామహునిద్వారా యివన్నియుఁ దేజరిల్లుచున్నవిగా.” అయినను నతఁడు దైవ్వనివిగ్రహమును దూషింపఁడు; ¹తదారాధనము పాపమని పేర్కొనఁడు. అందు జీవయాత్ర కవసరమగు నొకదశ యనని తెలుకపఱచుచుండును. “²బాలుండే మనుజునితండ్రి” బాల్యము పాపమనిగాని, యౌవనము పాపమనిగాని చెప్పుట వృద్ధునికి న్యాయ్యమా?

ఇదియుఁ గాక, హిందుమతమునందుఁ బ్రతిమల నుపయోగింపవలయు నను నిర్బంధము లేదు, సరి, పోనిండు; విగ్రహముయొక్క సాహాయ్యముచే
జీవయాత్ర. మనుజుఁడు సులభతరముగఁ దన బ్రహ్మతత్త్వమును దాను దెలిసికొనఁ గల్గునేని, దాని నంతమాత్రమునఁ బాపకార్యమని పలుకుట ³న్యాయ్యమా? అతం డా మెట్టును దాఁటినను గూడ, దాని నసహ్యించు తప్పిదమనరాదు. హిందువుని కిది సిద్ధాంతము; జీవుని ప్రవృత్తి

త్రములను వెలుఁగవు; ఈ మెఱుపులు మెఱయవు, అగ్నిమాత్ర మెట్లు?; ప్రకాశించుచున్న వాని ననుసరించి యన్నియును బ్రకాశించును; ఈసమస్తమును ఆతనికాంతిచేతనే వెలుఁగుచున్నది. 1 విగ్రహపూజ. 2 అనఁగా బాలుఁడే వయసుమీరినకొలఁదిఁ దెలిసి పెద్దవాఁడగుచుండును. 3 న్యాయ్యమా?

[1]మార్గము సత్యమునుండి సత్యమునకేగాని యనృతమునుండి సత్యమునకుఁగాదు. నిమ్నసత్యమునుండి యున్నతసత్యమునకుమాత్రమే. అట్టమగు బహిఃపూజమొదలుకొని మహోన్నతంబగు బ్రహ్మ[2]సద్భావమువఱకును గలమతములన్నియు మానవజీవముయొక్క ప్రయత్నములేయని యతనియుద్దేశము; ఈప్రయత్నములు శ్రీమదనంతునిదెలిసికొని యతనిని సందర్శించుటకే: ప్రతిప్రయత్నమును జీవముయొక్క జనన సహవాసములనుబట్టి యేర్పడుచుండును. ప్రతిప్రయత్నము నొక్కయభ్యుదయసోపానము నాశించుచుండును. ప్రతిమాత్మయుఁ గడుంగడు వీర్యమునుబోసికొనుచుఁ దేజోమయుండగు సూర్యనారాయణుని జేరువఱకుఁ బైపై కెగురుచున్న జవ్వనపుగరుడపక్షియై తనరు.

[3]అనేకత్వమునం దేకత్వజ్ఞానము ప్రకృతినిర్మాణమై యున్నది; దీనిని హైందవుఁడు గ్రహించెను. మిగిలిన ప్రతిమతమును నేదో కొన్నినియతసిద్ధాంతములను[4]శాసించి, వాని

---

1 జీవము తక్కువజన్మమునుండి పుణ్యకర్మములచే గొప్పజన్మమునొందుచు క్రమముగ నభివృద్ధిగాంచుట ప్రవృత్తిమార్గము. అట్లు అనేకజన్మములనెత్తి ఉత్తరోత్తరాభివృద్ధిచే మానవజన్మమొంది సన్మార్గుఁడై యీశ్వరసద్భావమునకు యత్నించుట నివృత్తిమార్గము. 2 ఈశ్వరసాయుజ్యము. 3 ప్రకృతియందు అనేకమతములు వస్తువులు మున్నగునవి గనుపడుచున్నను ఈశ్వరుఁ డొక్కఁడేయనియు జగత్తంతయు మాయాస్వరూపమనియు నుత్తమజ్ఞానము కలుగుచున్నది. 4 ఆజ్ఞాపించి.

నవలంబింపవలయునని ప్రజలనెల్లను నిర్బంధింపఁబూనును; సంఘమునకంతకు నొక్కటే[1]కంచుకమునేర్పఱచి యదియే పిన్నకుఁ బెద్దకుఁ, బేదకు [2]సాదుకు నెల్లరకు నొకేమాదిరి సరిపుచ్చవలయు నను. అది యెవనికైనను దీర్చినట్లు సరిపడదేని, నతఁడు శరీరాచ్ఛాదనమునకు నంగీలేకుండఁగ సంచరింపవలసినదే. [3]పూర్ణత్వమును బడయవలెనన్నను, యోజింపవలెనన్నను, నిరూపింపవలయునన్నను, [4]తత్త్వసంబంధము వలనమాత్రమే శక్యమగుననియు, విగ్రహములు, శిలువలు' [5]అర్ధవలయములును గేవలము సంజ్ఞలనియు; నాస్తిభావమును దగిలించుకొను పలుమేకులనియును హిందువులు కనుంగొనిరి. ప్రతిమానవునకు నీసోపానమ్యావశ్యకమని కాదు. కాని పలువురకదే సరియైనమార్గము. అది నీకక్కఱలేనివారలుకూడ నది తప్పుమార్గమని చెప్పుటకు వీలు లేదు.

అనేకత్వమునం దేకత్వజ్ఞానము.

మీకొకవిషయము ముచ్చటింపవలసియున్నది.— భరతఖండమున విగ్రహారాధనమంటే [6]భయానకమేమియుఁ

1 చొక్కాయి. 2 సాధువునకు. 3 పరమార్థగతిని. 4 ప్రకృతివికారములును పురుషవికారములును గలసి ప్రపంచసృష్టియగును గావున వానియంతటియొక్క స్వభావవిశేషములచే తగినసమ్మేళనము గలుగుచుండును. 5 అర్ధచంద్రాకృతిగల యొకగుర్తు. 6 భయపడవలసినది.

అన్యమత సహనము.

గాదు. అది [1]కులటలకుఁ దల్లిగాదు. కాని, [2]గొప్ప యాధ్యాత్మికతత్వములను సులభముగ గ్రహించుటకుగాను బరిపక్వముగానిమనసుగలవారు చేయుప్రయత్నము. హిందువులకుఁ దప్పిదములుగలవు; కొన్నివేళల వారలకు నిషేధములునుగలవు; అయినను దీనిని గమనింపుఁడు. వారలు సదా తమదేహములనే శిక్షించుకొనఁగడంగుదురు; ఎన్నండును దమపొరుగువారల గొంతుకలు గోయఁజూడరు. హిందుమతాభినివేశి [3]చిచ్చుజొక్కి స్వయముగఁ దనను దాను దహించుకొనుఁగాక; కాని యతఁ డెప్పుడును [4]మతాచారవిచారణాగ్నిని బ్రజ్వలింపఁజేయఁడు. అగ్నికుండములందు మంత్రకర్తలను గాల్చుట క్రైస్తవుని దోషమనుట ధర్మముగాదు; కాని యింతకంటె నెక్కువమతదోషముకాదు హిందువు చిచ్చుజొక్కి చచ్చుట.

ఇట్లు, హైందవునకు మతప్రపంచమెల్లయు నొక ప్రయాణముమాత్రమే. వివిధ[5]సంస్కారములనొప్పు స్త్రీపురుషులు పలువిధములగు నవస్థలను స్థితిగతులను ననుభ

1 లంజెలకు. 2 ఆత్మవలనగలుగు సత్యములను. 3 అగ్నిని ప్రవేశించి. 4 కొన్ని క్రైస్తులదేశములలో Inquisition అను విచారణసభగలదు. దీని యాజ్ఞప్రకారము జనులు తమ మతాచారములను సంపరించుకొన్నచో క్రూరదండనలకు పాత్రులగుదురు. అట్టి క్రూరత్వము మన మతమునలేదు. 5 కర్మసంబంధములు.

వించుచుఁ జివర కొక్కటే గమ్యస్థానమును జేరుటయే హైందవునిమతము. ప్రతిమతము[1] పాంచభౌతికుండగు మనుష్యునినుండి భగవంతుని వీడఁ జేయుటయే; ఆభగవంతుఁడే సకలమతములకుఁ బ్రేరకుఁడై వెలుంగుచుండును. అట్లయిన నేల యిన్ని పరస్పరవిరోధములుగలవు? అవి కేవలము [2]విరోధాభాసములని హైందవుఁడనును. అట్టివిరోధములు భిన్నభిన్నస్వభావములు గలస్థితిగతుల ననుసరించుచు, నొకేసత్యము నుండి యుత్పన్నములగుచున్నవి.

గమ్యస్థానమొక్కటే.

అయ్యది పలురంగులుగలయద్దములలోనుండి వచ్చునట్టి యొక్కటే తేజస్సు. ఈస్వల్పభేదములు [3]నానాప్రకృతులను బొసంగించుట కావశ్యకములు. కాని ప్రతివస్తువు నొక్కపూర్ణసమాగతాదముననుబోధించుచున్నసత్య మొక్కటియే. భగవంతుండు దాను శ్రీకృష్ణావతారంబున నిట్లు ప్రకటించెను.-

దేవుఁడన్నిమతములఁగలఁడు.

1 శరీరము పంచభూతములచే నిర్మితమైనను, అందు ఆత్మ కలియుచున్నది. అట్టి ఆత్మకు శరీరసంబంధ మెన్నటికిఁ గలుగకుండఁ జేయుటయే ముక్తి. 2 విరోధములవలె తోఁచును గాని నిజముగ విరోధములు కావు. 3 పలువిధములగు స్వభావములను యథోచితముగఁ గూర్చుట.

* "ముత్యాలహారము నందంతటను దారమున్నట్లు నేను బ్రతిమతమునను వెలయుచుంటిని. మానవులందఱు [1]సంధకారమునుండి లేవనెత్తుచుఁ బరిశుద్ధాత్ములను జేయుచు నెచ్చటెచ్చట నసాధారణమైన పవిత్రతయు, నసాధారణమైన శక్తియును నీకగపడునో యచ్చట నేనున్నాఁడ నని తెలిసికొనుము." దీనిఫలితార్థమేమి? హిందువులుమాత్రమే ముక్తి నొందుదురు; ఇతరులు పొందరని యర్థమిచ్చునట్టి యేవాక్యమునయినను, సంస్కృతవేదా[2]స్త్రదర్శనమునంతను వడియఁగట్టి వెదకి [3]యేరయినఁబో [4]కనుంగొనఁ గాల్ద్రివ్వ ప్రపంచమునకు వాయించుచున్నాఁడ. వేదవ్యాసుఁడు, [5]"అన్త్యజాతిమతకోటికి వెలుపలంగూడఁ బూర్ణజ్ఞానులు గలరు" అని వచియించెను. మఱియొక్క సంగతి.—ఆపక్షమునఁ దనభావనాస్వరూపమంతయు భగవంతునియందే లగ్నము సేయుభారతీయుఁడు, దేవుఁడున్నది లేనిదియుఁ దెలియ

---

*శ్లో. మయి సర్వ మిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ,
యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా,
తత్తదేవావగచ్ఛత్వం మమ తేజోంశసంభవమ్.

అనఁగా దారమునందు మణిగణములు గుచ్చఁబడినట్లు నాయందు ఈసమస్తము నిమిడియున్నది. ఏదేది ఆశ్చైశ్వర్యములతో శోభాయమానమై యుండునో దానిని నాతేజోభాగములవలనఁ బుట్టినదిగా గ్రహింపుము. 1 అజ్ఞానము. 2 శాస్త్రము. 3 ఏవరైననుసరే. 4 చూచుటకు. 5 'అన్తరాచాపి తద్దృష్టేః' వేదాంతసూత్రము.

లేమను బౌద్ధమతమును, దేవుఁడు లేఁడుపోయను జైనమత మును నెట్లు విశ్వసింపఁగలఁడు ?

బౌద్ధులును జైనులును నీశ్వరాశ్రయులుగారు; గాకున్న నేమి? వారిమతమునందలి సత్తువయంతయు, మను ష్యునిలోనుండు దేవుని బయల్వెట్టుటయను సర్వసిద్ధాన్త మహాసత్యమునకు [1]సుముఖముగనే యున్నది. వారు తండ్రి నిజూడరు, కాని [2]కుమారునిజూచిరి. కొమరునిజూచినవారలు దండ్రినిగూడఁ జూచినవారలే.

సహోదరులారా! యియ్యది హిందువుల మతాభి ప్రాయముల సంగ్రహము. హైందవుఁడు తనయుద్దేశముల నన్నింటిని నెఱవేర్పఁజాలకున్నను, సర్వసామాన్యమతమెన్నం డైనఁ గల్గునేని, నది దేశకాలాతీతమై పొగడొందకతీరదు. ఎవ్వని తేజస్సు కృష్ణానుసరులమీఁదను, క్రీస్తనుగతులమీఁ దను, బావనులమీఁదను, బాపులమీఁదను సమానముగఁ బ్రకాశించునో యట్టి, తాబోధించు భగవంతునివలెనే, యదియు ననంతమైనది; బ్రాహ్మణమతముకాదు, బౌద్ధము గాదు, హఱాణముగాదు, మహమ్మదీయముగాదు, కాని వీని యన్నింటియొక్కయు [3]సంకలనరాశి; అనంతమైనను నింకను దా నభివృద్ధినొందుటకు ననంతమైన యవకాశమును బొందు

---

1 అనుకూలము. 2 క్రైస్తవులు 'యేసు, భగవంతుని కొడుకని చెప్పుదురు. బౌద్ధజైనులకు కొంచె మీపోలికగలదని సూచన. 3 మొత్తము.

పఱచుకొనుచునేయున్నది; అయ్యది [1]తనవిశ్వంభరత్వము వలనఁ దనయనంతబాహువులమధ్యమున, బ్రతిమానవుని గాఁగలించుకొని వాని కాధారమును గలిగించును; అయ్యది, పశుప్రాయులై యధమాధములయిన యడవిమనుష్యులను, మఱియు, [2]మేధాశక్తిని, [3]నంతఃకరణప్రవృత్తులచేతను నించు మించు [4]మానవాతీతుఁడై ప్రజలనందఱను దనయెడల భయభక్తులుగలవానినిగను, దనమానవప్రకృతిని సంశయించువారినిగను జేసికొని [5]మేటియై వఱలు మహానుభావునిఁ గూడ, భేదమునుజూపక సమానముగ నాదరించునట్టి మహా మతము; మఱియు నియ్యది తనధర్మశాసనములందు హింసకుఁగాని యసహనమునకుఁగాని [6]యెడమియ్యని మతము. స్త్రీపురుషులందఱియందును గలపరమాత్మ నెఱింగినయట్టిది; తన [7]యూవత్సత్వము దనయూవచ్ఛక్తిని, మానవ జాతియంతయుఁ దనసత్యమయిన [8]దైవీప్రకృతిని సాక్షాత్కరించుకొనులాగునఁ దోడ్పడునట్టి మహామతము.

అట్టిమతమును [9]బెట్టుఁడు; అంతట సకలజాతులును మిమ్ముల ననుసరించును. అశోకునిసభ కేవలము, బౌద్ధమత

1 లోకమునంతను భరించుట. 2 బుద్ధిబలముచేతను. 3 మానసిక ప్రయత్నములచేతను. 4 మానవులను మించినవాఁడై.— దేవతాంశజుఁడై. 5 అధికుఁడై. 6 అవకాశము. 7 దీనియర్థమే తరువాతి పదమే చెప్పుచున్నది ; ద్విరుక్తి దృఢీకరణముకొరకు. 8 మాయాప్రకృతికంటె భిన్నమైనది. 9 కల్పింపుఁడు.

ప్రచారకసభ; అక్బరు నిది [1]మహత్తరమైనను నొకసంస్థాన సంఘమే. ఇఁక భగవంతుఁడు ప్రతిమత మునందును గలఁడని లోకమున దిక్కు లెల్ల మ్రోఁగునట్లు ప్రకటింప నమెరికాకు విడువఁబడెను.

ప్రశంసా వాక్యములు.

హిందువులకు [2]బ్రహ్మమైనట్టియు, జొరాస్ట్రియను లకు [3]'అహురామజ్డా' యైనట్టియు, బౌద్ధులకు బుద్ధదేవుఁడయినట్టియు, యూదులకు 'యహోవా' యైనట్టియు, హూణులకు [4]స్వర్గపితయైనట్టియు నాభగవంతుండు మీకు మీయుదారమహాశయమును గొనసాగింప బలమునిచ్చుఁ గావుత. [5]ఈనక్షత్రము తూర్పున నుదయించెను; అది తిన్నఁగాఁ బశ్చిమమునకుఁ బ్రయాణమయ్యెను. ఇయ్యది యొకప్పుడు కాంతివిహీనమగుచు నొకప్పుడు దేజరిల్లుచుఁ బ్రపం

1 అంతకంటె గొప్పదైనను. 2 నిర్గుణపరబ్రహ్మము. 3 పరదేవతానామములు. 4 స్వర్గమునందుండు తండ్రి. 5 వెనుకటివాక్యములోని 'యుదారమహాశయ మ'నే నక్షత్రము; అనఁగా భగవంతుఁడు ప్రతిమతమునందును గలఁడుగావున మతములన్నియు సోదరభావమువహించి పరస్పరమైత్రిని బరస్పరానురాగమును గలిగి యైకమత్యముతోఁ జరియించుచు నొండొరులు తమ కావశ్యకములయిన కార్యములందు సాహాయ్యము నొనరించుకొనుచు న్యాయమార్గానుసరులై యుండిన దేవుఁడు అందఱను బిడ్డలుగఁ జూచి మోక్షమొసంగునని యుపదేశము చేయు మహామతము.

చమునంతను జుట్టివచ్చి, మునుపటికంటె వేయిమడుంగు [1]లధిక తేజః పుంజముగలిగి దేదీప్యమానమగుచు, మరల [2]నా ప్రాగ్దిఙ్మండలమునందే [3]'టసిఫు' సరిహద్దుల నుదయించు చున్నది.

మేలు, కొలంబియా దేశమా, స్వాతంత్ర్యమునకు మాతృభూమిా, నీకు శుభము! నీకేయొసంగినారు:—నీ వేనాఁడును [4]నీసన్నిహితుల రక్తపాతమున నీహస్తములను దడిపియెఱుఁగవు. భాగ్యవంతుఁడగుటకుఁ దనచెంతవారల నెల్లరను గొల్లఁబెట్టుటయే తేలికమార్గమని నీవేనాఁడును దెలిసికొనవు; కావుననే నాగరకత కగ్రేసరవై శాంతిజెం డానుబట్టుకొని ముందంజవేయుటకై యధికారమును నీకే యొసంగినారు.

---

2. స్వాగతమునకుఁ బ్రత్యుత్తరము.

అమెరికాసోదరీసోదరులారా!

మీారు దయతో మనఃపూర్వకముగ మాకొసంగిన స్వాగతమునకు, లేచి ప్రత్యుత్తరమీయ, నాహృదయము చెప్పఁదరముగాని యానందమునఁ బొరలుచున్నది. ప్రపం

1 తేజోరాశి. 2 తూర్పుదిక్కు ప్రదేశమునందు. 3 స్థలనామము. 4 సమీపములనుండువారల.

చమున వెలయు, పురాణమునిజనులపక్షమున నేను మీకు నమస్కరించుచున్నాఁడను. మతములకుఁ దల్లి పేరను, నేను మీకు నమస్కరించుచున్నాఁడను. సమస్తజాతులతోడను శాఖలతోడను దనరు కోటానఁగోటుల హిందుజనుల పేరను, నేను మీకు నమస్కరించుచున్నాఁడను.

ప్రాగ్దిశా ప్రతినిధులను గుఱించి, 'దూర దేశస్థులగు వీరు, దేశ దేశములకుఁ బరమతసహనమును వెల్లడించుగౌర వమున కర్త్యంతార్హు' లని తెలియఁ జేయుచు, నీసభావేదిక యందు మాట్లాడినవారలకుఁ గూడ నావందనముల నర్పించెదను. పరమతసహనమును, సర్వమతసమ్మతియును, రెండింటిని లోకమునకు బోధించుచున్న మతమునకు, నేను జెంది నందులకై, గర్వపడుచుంటిని. మాకు సర్వమతసమ్మతము నందు నమ్మికయే కాదు, సర్వమతములు సత్యములని మేమంగీకరింతుము. ఏమతమును బోధించు పరిశుద్ధమగుసంస్కృత భాషయందు, 'Exclusion' (వేఱుసేయుట) అనుమాటను వచియింపశక్యముకాదో (అనఁగా నేభాషసంస్కరింపఁబడి యేమతమునుగాని ద్వేషింపదో) నాయదట్టి మతమని మీకుఁదెలుప గర్వింతును. భూమండలమందుఁగల, సకల జాతిమతముల నిర్బంధోపద్రవములను దప్పించుకొనియు, ననుభవించియు, శరణముఁగోరి వచ్చినవారినెల్లరను, ,గాపాడినజాతి మాదనిచెప్ప, నిక్కుచున్నాఁడను. 'రోమను' దౌర్జన్యమువలనఁ దమపవిత్ర దేవళము దుత్తునియలుగాఁ దునా

మంబడిన యాసంవత్సరమునందే, హతశేషులై దక్షిణహిందుస్థానమునకువచ్చి, మమ్ముశరణుఁజొచ్చిన [1]'ఇస్రాయిలీట్' శాఖాపుణ్యాత్ములను, మాయొమ్ములఁజేర్చుకొని రక్షించినారమని మీకుఁదెలుప, గర్వపడుచుంటిని. [2]'జొరాస్ట్రియను' మహాజాతివిద్వేషములను దప్పించుకొని, మిగిలివచ్చినవారలను బ్రోచి, యిప్పటికిని బోషించుచున్న, యామతమునకుఁ జెందియున్నవాఁడనని పొంగుచుంటిని. సోదరులారా, నేను జిన్నతనమున మొట్టమొదట నుండియు వల్లించినట్లు జ్ఞాపకమున్నయొకమంత్రమును మీకు నుదహరించెదను; ఈ మంత్ర మిప్పటికిఁ బ్రతిదినమును గోట్లకొలఁదిమానవులు వల్లెవేయుచున్నారు. [3]"వివిధస్థలములందుఁబుట్టిన యనేక ప్రవాహములు సముద్రములోఁ గలియునట్లు, ప్రభువా! మనుజులు నానావిధస్వభావములచేఁ ద్రొక్కెడు నానామా

1 క్రైస్తవులలో నొకశాఖవారు. 2 జరదష్టమతము (చూ. 1-వ పుట.) 3 శ్లో. రుచీనాం వైచిత్ర్యదృజుకుటిల నానాపథజుషాం, నృణామేకోగమ్యస్త్వమసి పయసా మర్ణవఇవ. అనఁగా:— రుచివిశేషములనుబట్టి చక్కనివియును వక్రములును అగుపలువిధముల మార్గముల ననుసరించునరులకు, నదులకు సముద్రమువలెనే, నీవొక్కండవే పొందఁదగినవాఁడవై రక్షించుచున్నాఁడవు. శ్లో॥ ఆకాశాత్పతితం తోయం యథాగచ్ఛతిసాగరం । సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి ॥ ఆకసమునుండిపడిన జలము సముద్రమును గలియునట్లు, ఎల్లదేవతలకుఁజేసిన నమస్కారము భగవంతునికిఁ జెందును.

గ్రహములును, బలు తెఱఁగులైనను, వక్రములగునుగాక, ఋజువు లగునుగాక, యన్నియు నీయొద్దకే యేతెంచుచున్నవి."

ప్రపంచమునఁగూడిన మహామహనీయపరిషత్తులలో నొండగు ప్రకృతసభయే, 'భగవద్గీతయం దుపదిష్టమైన యద్భుతసిద్ధాంతము నిర్దుష్ట'మని దృఢపఱచునట్టి సమాధానముగ నున్నది; ప్రపంచమునకుఁ బ్రకటన; [1]"ఎవరుగాని యేరూపమున నాకడకువచ్చెదరో వారిని నేను గలియుదును; మనుష్యులందఱును తుదకు నన్నే జేరెడుదారులందే పోరుచుండిరి." అవాంతరమతములు, మతదురభిమానములు, వీనికిఁబుట్టిన దారుణ మూర్ఖతలు, నీచక్కనిభూదేవిని జాల కాలము నిండి యనుభవించుచున్నవి; ఇయ్యవి దీనిని బలాత్కారముగఁ బూరించి, మాటిమాటికి మానవ[2]రుధిరంబున దీనిని బట్టి ముంచి, నాగరకతాసంస్కారములను నశింపఁ జేసి, మహాజాతులను [3]నిరాశపుఁబెడదారికిఁ బంపినవి. ఈఘోరపిశాచము లావేశింపఁబట్టిగాని లేనియెడల మానవజాతి యీపాటి కిప్పటికంటె నెంతోయున్నతస్థితిలోఁ గొప్పగ నుండెడిది; కాని వాటికిఁ[4]గాలమువచ్చినది. ఈమహాసభను గౌరవించుచుఁ బ్రాతఃకాలమున మ్రోఁగినగంట, మతమహా

---

1 శ్లో. యే యథా మాం ప్రపద్యన్తే తాం స్తథైవ భజామ్యహమ్, మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థసర్వశః. అనఁగా:—అర్జునా నన్నెవ రెట్లుసేవించెదరో, నేను వారిని నటులనే పొందుదును. సర్వవిధములచేతను మనుష్యులు నామార్గమును అనుసరించెదరు. 2 రక్తమున. 3 నిరుత్సాహపఱచినవి. 4 నాశనము సమీపించినది.

మూర్ఖతకంతకును, కత్తిపోటునఁగాని జరుగు మతహింసలకన్నింటికిని, నేకగమ్యస్థానమునే చేరఁబోవు మానవజీవాత్మలందుఁ బరస్పరమును బొరయు నధార్మికబుద్ధులకెల్లకును, నొక్కటే చావుగంటయై పరఁగుఁ గాత.

---

3. బుద్ధిజాడ్యమునకు హేతువు.

నేను మీకొక చిన్నకథను జెప్పెదను. ఇప్పుడే చాలించియున్న యా ప్రవక్త "మన మొండొరులము దూషించుకొనుట మానెదము" అని చెప్పినది మీరు వినియున్నారు. 'సర్వదా యింతమతద్వేష ముండవలసినదేనా' యనుచు నతండు మిక్కిలి చింతించెను.

ఈ ద్వేషమునకుఁ గారణముల నుదహరించునట్టి యొకకథను మీకుఁ జెప్పనగునని తలంతును.—కప్పయొకటి యొకనూతిలో నుండెను. అది చాలకాల మచ్చటనే నివసించియుండెను, అక్కడనే పుట్టినది; అక్కడనే పెరుఁగుచున్నది. ఎప్పటికిని జిన్నకప్పగనే యుండెను. దీనికి నేత్రములున్నవో పోయినవో చెప్పుట కపుడు [1]పరిణామవాదులెవ్వరును లేరు సత్యమేగాని, మనకథకోసము, దాని కవి యున్న

---

1 దూరదర్శులు:— ప్రతిజీవముయొక్క యవయవాదులను బూర్ణముగ విమర్శించి ప్రకృతిరహస్యములను వెల్లడిచేయుచుందురు.

వనియుఁ బ్రతిదినము నయ్యది నీటిలోనుండుపురుగులను మున్నగువాటిని భక్షించి నీరు శుభ్రపఱచుచున్నదనియే మనము గ్రహించెదము. నీటియందు మసలు పరమాణువులవంటి పుర్వులను భక్షించుటయం దీకప్పలులోనగు జలజంతువులు బహుసమర్థములయినవని బాగుగఁ దెలిసికొన్న యిప్పటి మన సూక్ష్మజంతుశాస్త్రజ్ఞుల ప్రవీణత యెంతయినను బ్రశంసింపఁదగును. ఇట్లుండఁ గొంతకాలమునకుఁ గొంత పుష్టికలదై క్రమముగ రక్తమాంసములుపట్టి కండపెరిఁగి, పోనిందు, నాయంతపెద్దదయినదనుకొందము. అంత నొకనాఁడు సముద్రమునందు వసించుమఱియొకమండూక మక్కడకువచ్చి యానూతిలోఁబడెను.

"ఎచ్చటనుండి వచ్చితివి?"

"సముద్రమునుండి వచ్చుచున్నాఁడను."

"సముద్రమా? ! అదెంతపెద్దది? నాకూప మంతపెద్దదిగనుండునా?" అనుచు నూయిలోనే యొకప్రక్కనుండి రెండవప్రక్కకు దుమికెను.

"మిత్రమా!" సముద్రపుఁగప్పయనెను, "నీచిట్టినుయ్యిని సముద్రమును బోల్చుచుంటివా?"

అపుడు కప్ప మఱియొకసారి గంతుకొని "మీసముద్ర మింతపెద్దదియా?"

"బుద్ధిలేకుండవాఁగెద వేమి? నీనుయ్యితోడనా సముద్రమునుబోల్చుట!"

"కాని" నయిలోనికప్పచెప్పెను "నానూయికంటెఁ బెద్ద దేదియునుండఁజాలదు. లోకమంతయు నవలోకించి నను నింతకంటె గొప్పదిలేదే! ఈనీచుఁడు బొంకులాఁడు. వీనిని వెలుపలకు వెళ్లఁగొట్టుఁడు."

చూడఁగా నంతటను నిదేకష్టము వచ్చినది. నేను హైందవుఁడను. నాయింట్లో నేనుగూర్చుండి ప్రపంచమంతయు నాయల్పకూపమే యనుకొనుచున్నాఁడను. క్రైస్తవుఁడును నిదే చేయుచుండెను, ప్రపంచమంతయుఁ దనకూపమే యనుకొన్నాఁడు. తురక తనలోపలఁ గూరుచుండి 'యదేసమస్తప్రపంచమ'ని తలంచును. మాయీచిన్నప్రపంచపునడ్డంకులను గొట్టింపఁబూని, నేయు మీదొడ్డప్రయత్నమునకై, యమెరికావారలగు మీరలు నమస్కరింపఁదగి యున్నారు. రేపోమాపో, మీపని కొనసాగింప భగవంతుఁడు మీకుఁ దోడ్పడుఁగాతమని నమ్ముచున్నాఁడను.

---

4. క్రిస్టియను లిండియా కేమిచేయఁగలరు.

క్రిస్టియనులు నిష్కపటముగ మాట్లాడుట కెల్లపుడును సిద్ధముగా నుండవలయును. నేను గొంచెమేమయిన నధిక్షేపించినను మీరది మనస్సులఁ బెట్టుకొందురని తలంపను. అన్యమతస్థులయాత్మల నుద్ధరించునిమిత్తము మత

బోధకుల, నాసక్తితోఁ బంపుదురు. క్రిస్టియనులారా! మీరు ఆహారములేక కృశించుచున్న వారిశరీరములను గాపాడుటకై యేల ప్రయత్నింపరు? హిందుదేశమునందు భయంకరములగు క్షామములుపుట్టి యాఁకలిబాధచే వేలకొలఁది పరలోకగతులగుచున్నను, మీరు క్రిస్టియనులని యేమియుఁ జేయరైరి. హిందుదేశమునందంతటను మీరు దేవళములను గట్టించుచున్నారు. కాని పూర్వదిశను మతములేక యేడ్చువారలు లేరు.—వారలకుఁ గావలసినంత మతము గలదు.—మండిపోవుచున్న యిండియాలో, గొంతుకలారిపోవునట్లు విలపించుచున్న కోటానకోట్లు బాధపడుచున్నది రొట్టెకొఱకు; ఆహారముకొఱకుమాత్రమే. వారు మనలను రొట్టెనడుగుచుంటే ఱాలనిచ్చుచుంటిమి. కూటికిలేని జనులకు మతోపదేశము రోఁతగనుండును. గంజిలేక గుందుచున్న మనుజునికి మతమంటే మంటగనుండును. హిందుదేశమునందు ధనమునాశించి యుపదేశించునట్టి బోధకుఁడు జాతిభ్రష్టుఁడై జనులచే మొగముపై నుమియఁబడును. దారిద్ర్యమునఁ బొగులుచున్న జనులకు సాయమును జేయఁగోరి యిచ్చుటకువచ్చినాఁడను; ఇప్పుడు క్రిస్టియనుభూమియందు నన్యమతస్థులు క్రిస్టియనులయుపకారమునుఁబొందుట యెంత కష్టమో నాకుఁ బూర్తిగఁ దెలిసినది.

5. బౌద్ధమతము హిందుమతపూరణము.

మీరువినియున్నది నేను బౌద్ధుఁడనుగాననిగదా; అయినను నేను బౌద్ధుఁడనుగూడ నగుదును. చీనా, జపాను, సింహళదేశములు [1]మహాగురూపదేశముల ననుసరించుచుండ, హిందుదేశము వానిని భూమియందవతరించిన భగవంతునిగఁ బూజించుచున్నది. నేనిపుడు బౌద్ధమతమును విమర్శింపఁ బోవుచుంటినని మీరింతవఱకుఁ దలంచుచుందురు; కాని నాయభిప్రాయ మిదియని మీరెఱుంగఁ గోరెదను.—భూమండలమునం దవతారదేవునిగ, నేనుబూజించునట్టి, యామహానుభావుని విమర్శించుట, నాకు బహుదూరముగ నుండుఁగాక: అయినను బుద్ధదేవుఁడు తనశిష్యులకు యథార్థముగ నెఱుకపడలేదని మాయాశయము. హిందుమతము.—అనఁగా వేదమతమని నాయభిప్రాయము—నకును నిప్పుడు బౌద్ధమతమని చెప్పుకొనుదానికిని, గలసంబంధ మేమనఁగా, నించుమించు యూదులమతమునకును క్రిస్టియనుమతమునకును గలసంబంధమే. యేసుక్రీస్తు యూదుఁడు; శాక్యముని హైందవుఁడు. యూదులు యేసుక్రీస్తుని నిరాకరించిరి; అంతేకాదు; 'శిలువ' మీద వెలికిలఁబడవైచి కాలుసేతులంజీలలఁ గొట్టిచంపిరి; కాని శాక్యమునిని హిందువులు భగవంతునిగ నొప్పుకొని శిరమున

1 మహాగురువని బుద్ధదేవుని బిలుతురు.

నద్దుకొనిరి. నవీనకాలబౌద్ధమతమునకును, బుద్ధదేవునియుపదేశములుగ, మనము గ్రహింపవలయు దానికిని, హిందువులమయినమేము, చూపఁగోరు నిజమైనభేదము ప్రధానముగ నిందుఁగలదు:—శాక్యముని క్రొత్తగేదియును బోధించుటకవతరింపలేదు. ఆయనయు, యేసువలెనే, మతమును జక్కఁగ నడుపుటకుఁ వచ్చెనుగాని చెడుపుటకు రాలేదు. యేసువిషయమునమాత్రము, తన్నుగ్రహింపనివారు తన పూర్వీకు లగుయూదులు; బుద్ధునివిషయములో నన్నఁ, దనబోధనలప్రాముఖ్యమును దెలిసికొననివారు, తనమతము ననుసరించినవారలే. యూదుఁడు [1]'ప్రాఁతనిబంధన' మేది నెఱవేర్చెనో యెఱుఁగఁడు; అలాగుననే బౌద్ధుఁడు హిందుమతసత్యములు నెఱవేర్చినవానిని దెలియకుండెను. మరలఁ జెప్పుచుంటిని.—శాక్యముని నశింపఁజేయుటకు రాలేదు; కాని హిందువులమతమునఁ [2]బూరణముగ నుండుటకు, న్యాయసాధకముగఁ బ్రయోగపడుటకు,యుక్తబోధకముగఁ బ్రవర్తించుటకు, భూతలమునకేతెంచెను.

హైందవమతము కర్మకాండమనియు జ్ఞానకాండమనియు రెండుభాగములుగ విభజింపఁబడియున్నది. జ్ఞాన

---

1 'Old Testament' అనువారి పూర్వమతగ్రంథము. 2 బౌద్ధమతము హిందుమతములోని యొకభాగమే గావున బౌద్ధమతము హిందుమతమున కొకపూరకమయ్యెను. ఒకపండును నాలుగుముక్కలుచేసినపుడు ఒక్కొకముక్క పండునకుఁ బూరకముగ నుండునటే.

కాండము సన్న్యాసులచే ముఖ్యముగఁ బఠింపఁబడును. అందు వర్ణభేదములేదు. హిందుదేశమునం దుత్తమవర్ణము వాఁడును సన్న్యసింపవచ్చును; అధమవర్ణమువాఁడును సన్న్యసికావచ్చును. అప్డు రెండువర్ణములును సమానములేయగును. మతమునందు వర్ణములేదు. వర్ణము కేవలముసాంఘికనిర్మాణమే. శాక్యముని ధానుగేవలముసన్న్యసియే. గూఢములగు వేదములనుండియెత్తి, సత్యములను బ్రకటించి, వానిని లోకమంతటను విరివిగ వెదఁజల్లిన, మహోదారహృదయుఁడగుటయే, వానికీర్తి మూర్తీభవింపఁగారణమయ్యెను. మతబోధనమును బ్రపంచమునఁ బ్రచారములోనికిఁ దెచ్చిన[1] మేల్బంతి యితఁడే; ఇంతియకాదు, [2]అన్యమతప్రవేశతాభావమునకు మొదట గర్భముచేసిన వాఁడే యితఁడు.

గురుమహామహిమకు [3]మూలము, ప్రతిజీవాత్మయందును నతఁడు చిలికిన, యచ్యుతదయారసమే. ఆయన శిష్యులలోఁగొందఱు బ్రాహ్మణులును గలరు. బుద్ధుఁ డుపదేశించునపుడు హిందుదేశమున సంస్కృతభాషను జనులు మాట్లాడుటయే లేదు. అపుడు పండితులపుస్తకములలో మాత్రమే యది చూడనైయుండెను. బుద్ధుని బ్రాహ్మ

1 మొదటివాఁడు. 2 అన్యమతప్రవేశమునకు మొదట దారిఁ జూపినవాఁడు. 3 కారణము.

శిష్యులలోఁ గొందఱు వానియుపదేశములను సంస్కృత భాషయందు వ్రాయఁగోరిరి. కాని యతం డిట్లు స్పష్టముగ నిర్వచించెను.—"నేను బీదలకొఱ కున్నాఁడను; నేను ప్రజాపక్షపాతిని. ప్రజలభాషలోనే నన్ను మాటాడనిండు." కావుననే యీరోజువఱకు వానియుపదేశ[1]బృహజ్జాతకములు సామాన్యముగ నాకాలపు దేశభాషలోనే వ్రాయఁబడి గాన వచ్చుచున్నవి.

వేదాన్తతత్త్వవిచారణ[2]దర్శనము లెట్లున్నను, మరణమనునది ప్రపంచములో నున్నంతకాలము, మానవహృదయములందు బుద్ధిదౌర్బల్యము నెలకొనియుండునంతకాలము, మనుజునిమనసునుండి వానిదుర్బలతావశమునఁ, బొరలివచ్చునట్టియేడ్పు బయల్పడుచున్నంతకాలము, దేవుని యందు భక్తి విధిగనుండును.

తత్త్వశాస్త్రవిషయమున, మహాగురునిశిష్యులు శాశ్వతములయిన వేదపర్వతములను గదలింపఁజొచ్చిరికాని కొంచెమైనను భేదింపనేరక మార్గ్గముపట్టినను, వేఱొండు విషయమునఁ, బ్రతిజనుఁడును, మగవాఁడేమి యాఁడుదేమి తా రట్టిభక్తిపరులై నమ్ముకొనియున్న యామహానుభావుని, [3]వారలు దేశమునుండి దోడ్కొనిపోయిరి. అంతట హిందు

1 బౌద్ధోపదేశములకు జాతకగ్రంథములని పేరు. 2 శాస్త్రములు. 3 మహాగురుని శిష్యులు, హిందుదేశమునుండి బౌద్ధమతగ్రంథములనన్నిటిని బరదేశములకు గొంపోయిరి.

దేశమునందు బౌద్ధమతము మృత్యుముఖమునఁబడ సిద్ధమయ్యెను. ఈరోజునఁ దనజన్మభూమి యగుహిందుదేశమునందు బౌద్ధుఁడననుకొనుట కొక్కండైనను గానరాఁడు. కాని దానితోడనే బ్రాహ్మణమతమునకుఁ గూడఁగొంత నష్టము కలిగెను.— అసంస్కారణాభినివేశము, ప్రతిజీవమునెడలను బ్రసరించునట్టి యాయద్భుత దానదయాధర్మములు, “భారతీయుండెన్నఁడు నసత్యమెఱుఁగఁడు, హైందవసతీమణి యెన్నండును బతిభక్తివిడువదు” అని యాకాలపు హిందుదేశమును బరికించి తనివిదీర వ్రాసి ‘గ్రీకు’ చారిత్రకుండు మెచ్చుకొనునట్లుగ, హిందుప్రజాసంఘమునకు మహాఘనతనుసంపాదించి, బౌద్ధమతము ప్రజలకొనరించిన యాయద్భుతకార్యములు—ఇవెల్లయును బ్రాహ్మణమతమునందుఁ [1]గొరవడెను.

బౌద్ధమతమునువీడి హిందుమతము, హిందుమతమునువీడి బౌద్ధమతమును బ్రదుకఁజాలవు. మాకీయెడఁబాటువలన నేమియైనగూడెనో చూడుఁడు.—బౌద్ధుఁడు బ్రాహ్మణునిమేధయుఁ దత్వబోధమును లేక నిలువఁజాలఁడు; బ్రాహ్మణుఁడు బౌద్ధునికరుణార్ద్రహృదయములేక మననేరఁడు. బౌద్ధబ్రాహ్మణులయీవియోగమే హిందుదేశము పడిపోవుటకుగారణమయ్యెను. ఇందువలననే, గతించిన వెయ్యేండ్లనుండియు భారతదేశము పరరాజులకుబానిసయై చావలేక

1 తక్కువ కా వచ్చెను.

జీవితేశ ప్రయత్నముండెను. కాఁబట్టి [1]హృత్ప్రదేశము, [2]పరమాత్మైకనిధానమగు బ్రాహ్మణునియద్భుతబుద్ధి[3]వైశద్యము, మహాగురుని యద్భుతదాక్షిణ్యాశక్తియుఁ గలిసి మూఁడవదహనము దారమగుదుముగాక.

---

6. కడపటిసభలోఁ జేసిన ప్రసంగము.

ప్రపంచమతాలోచనాసభ యిప్పుడు సార్థకమైనది. దయామయుండగు నాజగజ్జనకుండును, దీనిని నెఱవేర్ప వలయునని పాటుపడినవారికి సాయపడి, స్వప్రయోజనపరత్వ మెఱుఁగనంతటియు తదితారిక్రమమును సఫలముచేసెను.

ఎవ్వరియుదారహృదయములును, సత్యవాక్ప్రియత్వమును, నీయద్భుతస్వప్నమును గాంచగని, తదాచరణముచేఁ [4]గార్యరూపమునఁ బెట్టినవో యామహాత్ములకు నా నమస్కారములు. ఈ సభావేదికయందుఁ [5]బారలిరుంచెదు నుదారభావములనే యానందవర్షధారలకు నానమస్కారములు. జ్ఞానతేజస్సువెలుంగు నీసభ్యులు నాయం

1 గుండెప్రదేశము. 2 పరమాత్మ నివసించు మహాస్థానము. 3 నిర్మలత. 4 అనఁగా మతములన్నింటిని యేకీభవింపఁజేయుటగాని త లంచి యీ మహామతసభను జరిపి తమమహోద్యమము గొనసాగించు

[1]దీకరయాపములోఁ దమతమదయను జూపినందులకును, మతవైషమ్యములను పరాసరిఁ జేయుట కనుకూలించిన యుక్తులనెల్ల న్యాయముగఁ గ్రహించినందులకును, వారలకు నమస్కరించెదను. అప్పుడప్పుడు [2]మనయీసమానభావమునకువిరోధాభిప్రాయములు వినవచ్చినను, నట్టివారు తమచేద్యామంగు [3]విషమత్వముచేత మనయందలి [4]సమత్వమునకు [5]సారస్యమును గల్పించిరి గాన వారలకు నేను ప్రత్యేకముగ నమస్కరించుచున్నాఁడను.

మతైక్యవిషయమున బాధ్యతసమాన మని చివరముగఁ జెప్పియున్నారము. నామతము మాత్రము నేనిప్పుడు సాహసించి చెప్పఁబోవను. కాని యెవ్వఁడయిన నిచట, నీమతములన్నింటిలో నొక్కటి [6]యుత్కర్షమునుబొంది మిగిలినవి [7]యపకర్షణమును బొందుటవలన మతైక్యము సిద్ధించునని తలంచునేని, వానికి నేనిట్లుచెప్పెదను, "తమ్ముఁడా, నీది యసాధ్యపుఁదలంపుసుమీ!" క్రైస్తవుఁడు హిందుమతమునఁ జేరవలయునని నేనుగోరెదనా? శివశివ, నేనట్లు

1 అందఱు శోభవించి. 2 మతములన్నియు సత్యమును బోధించునవే యనుభావము. 3 సమానబుద్ధి లేకుండుట. 4 సమబుద్ధి, మతములందు సమానగౌరవము. 5 పరపర ఏతదభిప్రాయమునకై నను విరోధముండినఁగాని నిగ్గు తేలదుగాన విరోధాభిప్రాయములు మిర సముకై యింతటి ఖ్యాతి రసము హెచ్చించును. 6 గొప్పతనము. 7 తక్కువ.

కోరను. హైందవుఁడుగాని బౌద్ధుఁడుగాని క్రైస్తవమతము నవలంబింపవలయునని నేను గోరుదునా? హరిహరి, పాపము శాంతినొందుఁగాక.

బీజమును నేలంజల్లితిమి. మన్ను, గాలి, నీరును దానిచుట్టు నెలకొనియున్నవి. అపుడు బీజమేమగును? మన్నా వాయువా, జలమా? కాదు; అది మొలకయగును. అదెట్లు దాని ప్రకృతినిబట్టి వృద్ధికావలయునో యట్లు వృద్ధినిబొంది, గాలి, నీరు, మన్నును బోసికొని, వానిని మోటికరూపముగ మార్చుకొని చివరకు మొక్కయగును.

మతవిషయములలోఁ గూడ నిట్లే. క్రైస్తవుఁడు, హైందవునిగానో, బౌద్ధునిగానో మారవలయుననియు, హైందవుఁడును బౌద్ధుఁడును క్రైస్తవునిగ మారవలెననియుఁ గాదు. కాని ప్రతివాఁడును నితరమతములయందున్న తత్వమును గ్రహించి ధారణచేసికొనవలయును; అయినను నరుఁడు స్వకీయమైన [1]వ్యక్తితత్వములను (స్వత్వమును) గాపాడుకొనుచు నదెట్లు ప్రకృతియందు వర్ధిల్లవలయునో యదే ప్రకారము తానును బెరుగుచుండకతీరదు.

ప్రపంచమునకు మతమహాసభ యేమయినను దారిఁ జూపెనా యయ్యా దిదియే.—లోకములోఁ బవిత్రత, పరిశుద్ధత, వదాన్యతయు నేయొక్క మతమునకుఁగాని [2]పృథ

1 ప్రత్యేకముగనున్న ధర్మములను. 2 ఒక్కటే యనుభవింప వలసినవిగావు.

గ్యుక్తములు కాఁజాలవని యీమహాసభ నిరూపించినది. ప్రతిమతమునందును మహానుభావులగు స్త్రీపురుషులు గల రనియును బ్రతిపాదించినది. ఇట్లు ప్రత్యక్షముగఁ జూచు చుండియు,మనుజుండు తనమతమేచివరకు నిలుచునదియును, మిగిలినవన్నియు నశించుననియుఁ, గలనైనఁ దలఁచునేని, వట్టివానినిజూచి, నాయంతరాత్మ జాలిఁగొనుచున్నది. ఎవ రెంతయెదిరించినను, "వితరణమేగాని వివాదముకూడదు; సమకూర్చుటేకాని [1]పోకార్చుట కూడదు; అనుకూల్యము, శాంతియునే గాని ప్రాతికూల్యముతగదు" అని ప్రతిమతము యొక్క పతాకముమీఁదను శీఘ్రముగనే వ్రాయఁబడునని బహిరంగముగఁ గనఁబర్చుచున్నాఁడను.

అనుబంధము.

ఈసభలలో స్వామిచేసినప్రసంగములు నాలుగుమా త్రము కానవచ్చుటలేదు. "మతములను గుఱించిన ప్రపంచ సభ" యనుగ్రంథము ("జె. హెచ్. బారో" యనువా నిచేరచితము) నందు స్వామిమాట్లాడినదినములు గంటలు,

1 భేదింపఁజేయుట.

విషయములు నీక్రిందివిధముగ లిఖియింపఁబడియున్నవి.
(మొదటిప్రతి 152, 153, 154 పుటలలో)

శుక్రవారము, సెప్టెంబరు 22, ఉదయము 10-30 గంటలకు
పూజ్యుండు, స్వామివివేకానందుని యుపన్యాసము.

విషయము:—ఆస్తికహిందుమతవేదాంతదర్శనములగోష్టి.

సాయంతనసభ.

* * * * *

పూజ్యుఁడు, స్వామివివేకానంద, సన్న్యాసి, యతి.
హిందుదేశమునందలి నూతనమతములచర్చ.

శనివారము, సెప్టెంబరు. 23.

*

స్వామివివేకానందుని యుపన్యాసము.
పైఁజెప్పిన యుపన్యాసవిషయముల ప్రసంగము.

సోమవారము, సెప్టెంబరు 25 (సాయంతనసభ)

* * * * *

హిందుమతసారము; పూజ్యుఁడు వివేకానందస్వామి.

* * * * *

ఈసభలయందు హిందూమతమును గాపాడఁదగు మాట్లాడినప్పుడు, స్వామి, యాకాలమునందలి పద్ధతుల

ప్రకారము, తమజీవితములనుండి చాలునువీలునులేక, తగిన జ్ఞానములేక యేవో గాలివంగతులను ప్రోవుచేసి బూటకపు మాటల నాధారముగాఁ జేకొని యే దేనిమతముసో జాతినో విమర్శించుట బొత్తుగ నసంగతమని సభాసమక్షమున మహా తీక్ష్ణముగ నుండలించెను. ఈవిషయమునుదహరించు నొక నవీనసుప్రసిద్ధగ్రంథమునుండి నెత్తివ్రాసిన యీక్రిందివిష యముచూడ నగును.

“ఒకయవ్యక్తమగు నుదాహరణము; ఇతరే మతి యొకసుఁడైనచో సూక్ష్మదృష్టిలేని నుంచాఁడని చులకనఁజేయును. అట్టిది నుప్రసిద్ధుండైన యొకహైందవుఁడు 1893 వ సంవత్సరములో నమెరికాఖండమునందలి ‘చికాగో’ నగరమున జరిగినప్రపంచమతాలోచనాసభయందు వేలకొలఁది సభ్యులకుపన్యసించుచు, బహుయుక్తిగ వచియించెను. ఉపన్యాసమధ్యమున నించుక దడవాగి, “హైందవులకుఁ గల పవిత్రగ్రంథములను బఠించి వారిమతమును సమూలముగ దెలిసికొనిన సభ్యులెల్లరును దమహస్తములను పైకెత్తనగును” అని యీప్రవక్తపృచ్ఛచేసెను. అంతట వేదాన్తనాయకులని మిగులఁ బేర్కాంచిన నానాదేశసభ్యులతోఁ గిక్కిఱిసి నిండియున్న యీసభలో, మూఁడునాలుగు చేతులు మాత్రము పైకెగసెను.

హైందవుఁడు దాను దాటిచెట్టుపొంగుచులేచి కరు ణార్ద్రదృష్టితో సభాసదుల నెగసి యవలోకించి, 'శాపమో యనునట్లు, ప్రతిస్వరమునను సభ్యులనదిరించు కంఠస్వర ముతో నీచిఱుతపలుకులు పలికెను.—"ఇంకను మాకుఁ దీరుపుచెప్పవలెననియే మీసాహసము' "

—"ప్రపంచచారిత్రకులచరిత్రము"—

'వావిళ్ల' ప్రెస్సు, చెన్నపురి:—1920.